



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 100 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 20 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## కూటమి ప్రభుత్వానిది
# పెద్ద ప్లానే !
### అందుకే వలసలకు గ్రీన్ సిగ్నల్!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత విపక్షం నుంచి పెద్ద ఎత్తున వలస వచ్చేందుకు నేతలు ఉబలాటపడుతున్నా టీడీపీ అధి ష్ఠానం మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో దాదాపు అన్ని నియోజక వర్గాల్లో బలమైన నేతలు ఉండటంతో పక్క పార్టీ నుంచి ఎరువు తెచ్చుకోవడం అవసరమా? అనే ధోరణిని ఇన్నాళ్లు ప్రదర్శించింది. అయితే కొందరి విషయంలో మాత్రం టీడీపీ హైకమాండ్ ఆలోచనలు భిన్నంగా ఉండటంతో వారి చేరికకు రైట్ రైట్ చెబుతోంది. మరోవైపు గ్యాప్ ఉన్నచోటే వలస నేతలను చేర్చుకోవాలని మిత్రపక్షం జనసేనకు కండీషన్ పెడుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికల్లో ఘోర ఓటమితో చాలా మంది వైసీపీ నేతలు కూటమి పార్టీల వైపు చూస్తున్నారు. కానీ, కొద్ది మందికి మాత్రమే టీడీపీ, జనసేనల్లో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ లభిస్తోంది. ఇప్పటివరకు వైసీపీకి రాజీనామా చేసిన నేతల్లో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ టీడీపీలో చేరగా, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను జనసేనలో చేరారు. అదేవిధంగా వైసీపీకి రాం రాం చెప్పేసిన ఆళ్ల నాని నేడో రేపో టీడీపీలో చేరనున్నారు. ఇదే తోవలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు ఏ పార్టీలో చేరాలో తేల్చుకోలేక వెయిటింగులో ఉన్నారు. అయితే టీడీపీలో చేరేందుకు నేతలు ఎక్కువగా ఆసక్తిచూపుతున్నా, నియోజకవర్గ స్థాయిలో ఖాళీ లేకపోవడంతో అందరికీ ఓకే చెప్పడం లేదు టీడీపీ. కానీ, కొందరి విషయంలో వెంటనే నిర్ణయాలు తీసుకుంటోంది. వీరి చేరికకు స్థానిక నేతలు అభ్యంతరం చెప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో బలమైన నేతగా గుర్తింపు పొందిన మోపిదేవి, గోదావరి జిల్లాల్లో ప్రధాన సామాజికవర్గానికి చెందిన ఆళ్ల నాని విషయంలో ఇలాంటి జాగ్రత్తలు తీసుకుని పార్టీలో చేర్చుకునేలా అడుగులు వేసింది టీడీపీ. మోపిదేవి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి పార్టీలో చేరారు. ఆయనతోపాటు రాజీనామా చేసిన మిగిలిన ఇద్దరు ఎంపీల సభ్యత్వాన్ని తిరిగి పునరుద్ధరించిన కూటమి, మోపిదేవికి ప్రత్యేక ఆఫర్ ఇచ్చినట్లు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన కుమారుడికి అసెంబ్లీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మోపిదేవి సొంత నియోజకవర్గం రేపల్లెలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించిన

మిగతా 2

# పార్లమెంట్లో అనూహ్య ఘటనలు
### ఎన్డీయే, విపక్ష ఎంపీల తోపులాట-తీవ్ర ఉద్రిక్తతలు..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నిన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఇందుకు కారణమయ్యాయి. అమిత్ షా వ్యాఖ్యల్ని నిరసిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. పార్లమెంట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపాయి. దీంతో ఎన్డీయే ఎంపీలు ప్రతిగా నిరసనకు దిగారు. ఇవాళ తెల్లవారు జామున పార్లమెంట్ ప్రాంగణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు అనుకూలంగా, వ్యతిరేకంగా ఎన్డీయే, ఇండియా కూటమి ఎంపీలు నిరసనలు

మిగతా 2



## కలలో కూడా ఆ పని చేయమన్న
# అమిత్ షా

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తోందంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్?పై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎదురుదాడి చేశారు. ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువలను ఉల్లంఘించారన్నారు అమిత్ షా. పార్లమెంట్?లో అంబేద్కర్?గురించి తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించదన్నారు. అంబేద్కర్‌ను ఎప్పటికీ, కనీసం కలలోనూ అవమానించలేని పార్టీ నుంచి వచ్చినట్లు అమిత్ షా చెప్పారు. 'కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేక పార్టీ. ఆయనకు భారతరత్న ఇవ్వలేదు. కేంద్రంలో బీజేపీ మద్దతు ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరణానంతరం ఆయన(అంబేద్కర్)కు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్

మిగతా 2


# జగన్ కోరిక తీరుస్తున్న కాంగ్రెస్
### షర్మిలకు షాకేనా ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్ కి ఏపీలో ప్రత్యర్థి ఎవరు అంటే అందరూ సహజంగా చెప్పే మాట టీడీపీ అని. కానీ నిజానికి టీడీపీ కంటే కూడా ఎక్కువగా జగన్ ని సాధిస్తున్నది మాత్రం సొంత చెల్లెమ్మ షర్మిల అన్నది కూడా కాస్తా నిశితంగా విశ్లేషించిన వారికి అర్ధం అయ్యే విషయం. జగన్ ని కోర్టు దాకా నడిపించాలని కూడా ఆమెకు కోరిక ఉన్నట్లుగా తాజాగా అదానీ ముడుపుల విషయంలో ఆమె చేసిన ప్రకటనలు తెలియచేస్తున్నాయని అంటున్నారు. షర్మిలను ఏ ముహూర్తాన ఏపీసీసీ చీఫ్ గా చేశారో కానీ ఆమె జగన్ మీదనే తన మొత్తం బాణాలను ఎక్కుపెడుతున్నారు. అంతే కాదు ఆమె జగన్ వదిలిన బాణాన్ని అని ఒకనాడు చెప్పుకుని ఇపుడు అదే బాణం ఆయనకే గుచ్చేస్తున్నారు. ఆమెను కాంగ్రెస్ చీఫ్ గా నియమించడం వెనక అధినాయకత్వం ఆశించినది వేరు అయితే ఆమె చేస్తున్నది వేరు అని అంటున్నారు. ఇక ఈ విషయంలో పూర్తిగా విసిగిన ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేతలు అయితే హై కమాండ్ కి చెప్పాల్సినవి అన్నీ చెప్పేశారు అని అంటున్నారు. వాటిలో కాంగ్రెస్ పెద్దలకు పూర్తిగా డిస్టర్బ్ చేసినది బాగా హర్ట్ చేసినది ఏంటి అంటే ఏపీలో బీజేపీతో కలసి పొత్తులు పెట్టుకున్న చంద్రబాబు సర్కార్ మీద షర్మిల అంతగా పోరాడడం లేదన్నది. బీజేపీ అంటే అంతెత్తున లేచే జాతీయ కాంగ్రెస్ నేతలకు ఈ ఒక్క పాయింట్ మాత్రం అసలు మింగుడుపడటం లేదు అని అంటున్నారు. ఏపీ ప్రభుత్వంలో బీజేపీ మంత్రి ఉన్నారు. కేంద్రంలో టీడీపీ ఉంది. అలా చంద్రబాబు బీజేపీతో కలసి ఉన్న వేళ ఆయన మీద సాఫ్ట్ కార్నర్ చూపించాల్సిన అవసరం ఏంటి అన్నదే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు

మిగతా 2

## మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ హై కోర్టులో మంచు మోహన్ బాబుకు బిగ్ షాక్ తగిలింది. ఇందులో భాగంగా.. జర్నలిస్టు పై దాడి కేసులో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. మోహన్ బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ... వాట్ నెక్ట్స్? ఇటీవల కాలంలో మోహన్ బాబు ఫ్యామిలీలో తగాదాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... తనను గుర్తు తెలియని వ్యక్తులు కొట్టారని, తనకు ప్రాణహాని ఉందని మంచు మనోజ్ ఫిర్యాదు చేయగా.. తన కుమారుడు మనోజ్ వల్ల తనకు ప్రాణహాని ఉందంటూ మోహన్ బాబు ఫిర్యాదు చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ వ్యవహారం తీవ్ర సంచలనంగా మారింది. ఈ క్రమంలో గత మంగళవారం రాత్రి జల్ పల్లిలోని తన నివాసం వద్ద తన కుమారుడితో పాటు ఇంటి ఆవరణలోకి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారు. దీంతో.. ఆయనపై హత్యాయత్నం కేసు నమోదైంది. తాజాగా ఆ కేసుకు సంబంధించి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అవును... తెలంగాణ హైకోర్టులో మంచు మోహన్ బాబుకు బిగ్ షాక్ తగిలింది. ఇందులో

మిగతా 2

# కొంత మందికి అంబేడ్కర్ పేరు నచ్చదు
### అమిత్ షా వ్యాఖ్యల దుమారం.. షా కామెంట్స్‌పై తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్



**చెన్నై :** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపాయి. ఇప్పటికే షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోస్తుండగా.. తాజాగా.. షా కామెంట్స్‌పై తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ స్పందించారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు నిరసన బాటపట్టాయి. ఇప్పటికే పార్లమెంట్ భవనం ముందు ప్లకార్డులు పట్టుకొని ఆందోళనకు దిగాయి. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో తమిళ హీరో, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ గురువారం 'ఎక్స్' వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. కొంత మందికి అంబేద్కర్ పేరు నచ్చదు అని, ఆయన పేరు

మిగతా 2

# ఎవడా యూజ్‌లెస్ ఫెలో... సభలో హరీశ్ వర్సెస్ కోమటిరెడ్డి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో.. నేతలు వ్యక్తిగత దూషణలకు పోతున్నారు. తాజాగా మాజీమంత్రి హరీశ్‌రావు వినియోగించిన పదాలు సభలో గందరగోళానికి దారితీశాయి. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై నేడు సభలో చర్చ జరిగింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వివరించారు. ఈ సమయంలో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. 'యూజ్ లెస్ ఫెలో' అంటూ హరీశ్ అనడంతో ఒక్కసారిగా సభ్యులు అభ్యంతరం చెప్పారు. 'ఎవడా యూజ్‌లెస్‌ఫెలో దొంగ అన్నది. నన్ను ఎవడైనా దొంగ అంటే.. వాడిని యూజ్‌లెస్‌ఫెలో అని అన్నాను. అది తప్పా?' అని హరీశ్ మండిపడ్డారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కల్పించుకున్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు

మిగతా 2

# కేటీఆర్‌పై కేసు నమోదు
### టీఎస్‌లో తుఫాన్.. అరెస్ట్ చేసే అవకాశం!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... బీఆరెస్స్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదైంది. ఈ మేరకు ఫార్ములా-ఈకార్ రేసులో జరిగిన అవకతవకలపై తెలంగాణ యాంటీ కరెప్షన్ బ్యూరో (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. దీంతో.. ఈ విషయం ఒక్కసారిగా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అవును... ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదైంది. ఈ మేరకు 13(1)ఏ, 13(2) పీసీ యాక్ట్, 409, 120 బీ సెక్షన్స్ కింద ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇవి నాలుగూ నాన్ బెయిలబుల్ సెక్షన్స్ కావడంతో ఈ విషయం మరింత చర్చనీయాంశంగా మారింది. ఇందులో ఏ1 గా కేటీఆర్ ను పేర్కొన్నారు. ఓ విదేశీ కంపెనీకి

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## బాకు' సదస్సు విఫలం

వాతావరణ మార్పుల మీద ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ఏర్పడిన కార్యాచరణ సదస్సు కాప్-29 సమావేశం అజర్‌బైజాన్ లోని బాకులో జరిగింది. అమెరికా నాయకత్వాన అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానం మరోసారి ఈ సమావేశం మీద తన అధిపత్యాన్ని ప్రదర్శించింది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల్ని, ముఖ్యంగా కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను నియంత్రించడం ద్వారా వాతావరణ మార్పులను అరికట్టాలనేది ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం. కర్బన ఉద్గారాలు ఇప్పటికే మానవాళికి, పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమించాయి. తక్షణ కార్యాచరణ ద్వారా ఈ ప్రమాదకర స్థాయిని నిలవరించ లేకపోతే భవిష్యత్తులో వాతావరణ మార్పులకు సంబంధించి సరిదిద్దుకోలేని విషమ పరిస్థితులు ఎదురవుతాయి. భూతాపాల్ని ఇప్పుడున్న స్థాయి కంటే రెండు డిగ్రీల సెంటీగ్రేడ్లు (కనీసంగా 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్లు) తగ్గేలా ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలని గతంలోనే నిర్ణయం చేశాయి. దుబాయ్ లో జరిగిన కాప్-28 సదస్సు గత మూడేళ్లుగా పర్యావరణంలో వచ్చిన మార్పులపై రూపొందించిన నివేదికను ఆమోదించింది. ప్రస్తుత ఉద్గారాల స్థాయి, వాతావరణ మార్పులు - వాటి ప్రభావాలు, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాలకు అందించాల్సిన సాంకేతిక - ఆర్థిక సాయాల గురించి, అంతిమంగా కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకురావడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను ఆ సదస్సు రూపొందించింది. బాకులో నిర్వహించిన కాప్-29 సదస్సు, వచ్చే ఏడాది బెలెమ్ (బ్రెజిల్)లో జరగనున్న కాప్-30 సదస్సు ప్రధానంగా వాతావరణ మార్పులను అరికట్టడానికి తగిన నిధులు సమకూర్చడం, కర్బన ఉద్గారాలను ఏ మేరకు తగ్గించాలనే లక్ష్యాలను తాజా పరుచుకోవాలి. అయితే అభివృద్ధి చెందిన ధనిక దేశాలు ఆశించిన రీతిలో ఈ లక్ష్యాలను తగ్గించుకోలేదు. కాప్-29 సదస్సు వాతవారణ మార్పులను అరికట్టేందుకు అవసరమైన సమిష్టి నిర్ధారిత నిధుల లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాల్సి ఉన్నది. ఈ లక్ష్యం రీత్యా చూస్తే కాప్-29 సదస్సు ఘోరంగా విఫలమైందని చెప్పుకోవాలి. అభివృద్ధి చెందిన దేశాలు అంతర్జాతీయ శిలాజ ఇంధన పరిశ్రమల ప్రయోజనాలకు కొమ్ము కాసినట్లు స్పష్టంగా తేటతెల్లం అవుతున్నది.

వాతావరణ పరిరక్షణకు నిధులు : అసలు ఈ పదానికి ఉన్న నిర్వచనాన్నే పక్కన పెట్టేశారు. వాతావరణానికి ఇప్పటికే జరిగిన నష్టాలను పూడ్చడానికి, వాతావరణ మార్పుల మూలంగా చవిచూస్తున్న పర్యవసానాలను చక్కదిద్దడానికి, కర్బన ఉద్గారాలను సున్నా స్థాయికి తీసుకువెళ్లే క్రమానికి అవసరమైన నిధులు కేటాయించాలనేది అసలు ఉద్దేశ్యం. అయితే ఇక్కడ రెండు ప్రధాన ప్రశ్నలు తలెత్తాయి. కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యడానికి మొత్తంగా ఏ మేరకు నిధులు అవసరం అవుతాయి? ఆ మేరకు నిధులు సమకూర్చకోవడం ఎలా? ఈ రెండు ప్రశ్నల మీదే చర్చలు జరిగాయి. పర్యావరణ విఘాతానికి ప్రధాన కారణమైన అభివృద్ధి చెందిన దేశాలు అందుకుగాను పెద్ద మొత్తంలో మూల్యం చెల్లించాల్సి వుంది. అలా చేస్తే పర్యావరణాన్ని దెబ్బతీసింది అవేనని అర్థమైపోతుంది. అలా కాకుండా ఉండడం కోసం తమ వాటా నిధులను చాలా తక్కువ మొత్తంలోనే కేటాయిస్తున్నాయి. అది కూడా ఆ యా ప్రభుత్వాల నుండి మొత్తం గ్రాంట్ల రూపంలో కాకుండా, కొంత గ్రాంట్‌గానూ మిగిలింది బహుళజాతి ద్రవ్య సంస్థల నుండి కొంత అప్పుగానూ, కొంత ప్రైవేటు పెట్టుబడులు రూపంలోనూ, వర్ధమాన దేశాలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం రూపంలోనూ అందించాలని చూస్తున్నాయి. ఆ రీత్యా కాప్-29 సదస్సు తుది ఒప్పందం తమకు అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చెందిన దేశాలు ఒత్తిడి చేశాయి. దీని మూలంగా వర్ధమాన దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు, ద్వీపకల్ప దేశాలు అలవిమాలిన అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉన్నది. 2009లో కాంకున్‌లో జరిగిన కాప్-10 సదస్సులో గ్రీన్‌హౌస్ వాయువుల కట్టడికి వివిధ రూపాల్లో 100 బిలియన్ డాలర్ల నిధులు కేటాయించాలని నిర్ణయించారు. 2015లో పారిస్ ఒప్పందంలో ఈ నిధుల మొత్తం ఖరారు చేసి 2020 నాటికి సమకూర్చాలని నిర్ణయించారు. 2022 నాటికి ఈ మొత్తం సమకూర్చినట్లే అని అభివృద్ధి చెందిన దేశాలు ప్రకటించేశాయి. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి) సహా అనేక ఇతర స్వతంత్ర సంస్థలు చేసిన విశ్లేషణల్లో ఈ మొత్తంలో అత్యధిక భాగం రుణాల రూపేణా అందించాలని, ఇవి వర్ధమాన దేశాలకు భారం కానున్నాయని నిగ్గు తేల్చాయి. ఐక్యరాజ్య సమితి నియమించిన స్వతంత్ర నిష్ణాతుల కమిటీ అయితే అప్పుడు కేటాయించిన 100 బిలియన్ డాలర్లు లక్ష్యాలను సాధించడానికి ఎంత మాత్రం సరిపోవనీ, హీనపక్షంగా 1300 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయనీ, వర్ధమాన దేశాల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే మరింత ఎక్కువ మొత్తంలో నిధులు అవసరం పడతాయని లెక్క తేల్చింది.

అయితే రెండు రోజులు పాటు జరిగిన కాప్-29 సదస్సులో చర్చలను ఆది నుండీ అభివృద్ధి చెందిన దేశాలు తమ ప్రయోజనాలకు అనుకూలంగా తిప్పుకునేందుకు ప్రయత్నించి చాలా మేరకు సఫలం అయ్యాయి. భారత్ సహా అనేక వర్ధమాన దేశాల అభ్యంతరాలను, వ్యతిరేకతలను పట్టించుకోకుండా ఏటా 300 బిలియన్ డాలర్ల నిధులు 2035 సంవత్సరం వరకూ కేటాయించాలన్న నిర్ణయం చేశాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

### కూటమి ప్రభుత్వానిది

మంత్రి అనగాని తన ప్రత్యర్థిని చేర్చుకోవడంలో ఎలాంటి వ్యతిరేకత చూపకపోవడానికి ప్రధాన కారణం టీడీపీ రూపొందించిన ఫార్ములానే అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాలు పెరుగుతాయని, పెరిగిన చోట మోపిదేవికి అవకాశం ఇస్తామని మంత్రి అనగానికి నచ్చజెప్పడంతో ఆయన తన రాజకీయ ప్రత్యర్థి విషయంలో ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. ఇదే ఫార్ములాతోనే ఏలూరులోనూ వర్క్ అవుట్ చేశారంటున్నారు. ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్ల టీడీపీలో చేరతామంటే అక్కడి కేడర్ తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే భవిష్యత్తులో ఏలూరు రూరల్ నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉండటంతో ఆళ్ల చేరిక అనివార్యమని కేడర్ కు నచ్చజెప్పింది అధిష్టానం. దీంతో ఆళ్ల చేరికకు లైన్ క్లియర్ అయింది. ఈ విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటోంది టీడీపీ. ఇదే ఫార్ములా జనసేనకు సూచించడంతో ఒంగోలు వంటి జనాభా ఎక్కువ ఉన్న నియోజకవర్గాల్లో వైసీపీ నేతలను చేర్చుకోడానికి ఆ పార్టీ వేగంగా అడుగులు వేస్తోందంటున్నారు.

### జగన్ కోరిక తీరుస్తున్న కాంగ్రెస్

పట్టుకున్న విషయం అని అంటున్నారు. దాంతో పాటు జగన్ ని ఇండియా కూటమిలోకి రప్పించాలని కూడా ఏపీలో సీనియర్ కాంగ్రెస్ నేతలు కేంద్ర పెద్దలకు చెప్పారని అంటున్నారు. ఏపీలో ఇప్పట్లో అయితే కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసి గెలిచింది ఉండదని కూడా వారు వివరించారు అని అంటున్నారు. చంద్రబాబు అయితే వచ్చే ఎన్నికలలో సైతం బీజేపీతోనే పొత్తులతో వెళ్తారని అందువల్ల ఏపీలో జగన్ ఆల్టరేషన్ అన్నది కూడా వారు తెలియచేశారు అని అంటున్నారు. ఇక జగన్ ని మచ్చిక చేసుకోవాలీ అంటే ఆయన మీద సొంత కుటుంబంలోని వ్యక్తిని ప్రయోగించి ఇబ్బంది పెట్టారు అన్న ఆగ్రహం కాంగ్రెస్ వైపు నుంచి ఉండరాదని కూడా సీనియర్లు చెప్పారని అంటున్నారు. పైగా షర్మిల వల్ల ఏపీ కాంగ్రెస్ ఎత్తి గిల్లడం లేదని కూడా డేటాతో సహా వివరించారని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీకి రాయలసీమలో ఆదరణ ఉందని, అలాగే కొన్ని సామాజిక వర్గాలలో అనుకూలత ఉందని అంటున్నారు. అదే టైం లో గోదావరి జిల్లాలో ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటోందని కూడా కాంగ్రెస్ సీనియర్లు విశ్లేషించి హైకమాండ్ కి చెప్పారని అంటున్నారు. ముఖ్యంగా కాపులలో ఎక్కువ మొగ్గ కూటమి వైపు మళ్ళిందని అందువల్ల దానిని సెట్ చేసుకునే ప్రయత్నంలో వైసీపీ ఉందని చెబుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ వైపు నుంచి కాపులను ఆకట్టుకోవడానికి పీసీసీ చీఫ్ ఆ సామాజిక వర్గానికి ఇవ్వాలని కూడా సూచించారు అని అంటున్నారు. అలాగే గోదావరి జిల్లాలకు చెందిన వ్యక్తికి ఇస్తే కచ్చితంగా ఏపీలో కాంగ్రెస్ కి గుర్తింపు వస్తుందని జగన్ సైతం కాంగ్రెస్ వైపు మొగ్గ చూపే అవకాశాలు ఉంటాయని వివరించారని అంటున్నారు. ఇక హైకమాండ్ కూడా ఏపీ పైన ఫోకస్ పెట్టిందని షర్మిల పనితీరు మీద వారు కూడా మధింపు చేశారని అంటున్నారు షర్మిలను తప్పించి కొత్తవారికి చాన్స్ ఇవ్వాలన్న ప్రతిపాదనను కూడా సీరియస్ గానే పరిశీలిస్తున్నారు అని అంటున్నారు. జగన్ ని తమ వైపు రప్పించుకుంటే 2029 ఎన్నికలలో కాంగ్రెస్ కి ఏపీలో కొన్ని సీట్లు అయినా దక్కుతాయని ఆ విధంగా పొత్తులకు జగన్ వైపు నుంచి సానుకూలత వ్యక్తం కావాలంటే అర్జంటుగా కొత్త నాయకత్వాన్ని జగన్ మెచ్చే నాయకుడిని ఏపీసీసీ ప్రెసిడెంట్ గా నియమించడం ఒక్కటే మార్గమని సీనియర్లు చెప్పారని అంటున్నారు. మొత్తం మీద చూస్తే షర్మిలకు కొత్త ఏడాదిలో పదవీ గండం పొంచి ఉందని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అదే జరిగితే ఆమె రాజకీయ ఉత్సాహం ఆమె ఆరాటం పోరాటం కూడా ఏమవుతాయన్నది కూడా చర్చగా ఉంది. మొత్తానికి జగన్ కి ఇష్టమైన నిర్ణయమే కాంగ్రెస్ తీసుకుంటుందని వస్తున్న వార్తలలో నిజమెంత అనేది కొత్త ఏడాదిలోనే తెలుస్తుంది అని అంటున్నారు.

### హైకోర్టులో ఎదురుదెబ్బ?

భాగంగా.. జర్నలిస్టు పై దాడి కేసులో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ సమయంలో సోమవారం వరకూ అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరుపు న్యాయవాది కోరగా.. కౌంటర్ దాఖలు చేశాకే తీర్పు ఇస్తామని కోర్టు తెలిపింది. అనంతరం.. తీర్పును ఈ నెల 23 (సోమవారం) కి వాయిదా వేసింది న్యాయస్థానం. దీంతో... పోలీసుల నెక్స్ట్ స్టెప్ ఏమిటనే చర్చ తెరపైకి వచ్చిందని అంటున్నారు. మరోపక్క ఇటీవల ఈ వ్యవహారంపై స్పందించిన రాచకొండ సుధీర్ బాబు... మోహన్ బాబు అరెస్టు విషయంలో ఎక్కడా ఆలస్యం లేదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో... ఇప్పటికే నోటీసు ఇచ్చామని, అయితే ఈ నెల 24వ తేదీ వరకూ ఆయన సమయం అడిగారని, అదే తేదీ వరకూ తెలంగాణ హైకోర్టు కూడా మోహన్ బాబుకు మినహాయింపు ఇచ్చిందని తెలిపారు. నోటీసులకు స్పందించని పక్షంలో అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీపీ సుధీర్ బాబు తెలిపారు!

### ఎవడా యూజ్‌లెస్ ఫెలో...

లాంటి సీనియర్ ఇలా మాట్లాడడం క్షమించరాని నేరం అని మండిపడ్డారు. తమ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుంటే కడుపు మంటతోనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను దోచుకొని అప్పుల పాలు చేశారని, దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని అన్నారు. హరీశ్ రావు క్షమాపణలు చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. హరీశ్ తన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. హరీశ్ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. సభలో ఎవరో సభ్యులు దొంగ.. దొంగ.. అని అనడం తాను విన్నానని.. వారు క్షమాపణ చెబితే తాను కూడా చెబుతానని హరీశ్ అన్నారు. సభ్యులు అన్నది వినిపించలేదని, కానీ.. మైక్‌లో మాట్లాడిన హరీశ్ మాటలు వినిపించాయని మంత్రి చెప్పారు. స్పీకర్ కల్పించుకొని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు వివరించారు.

### పార్లమెంట్లో అనూహ్య ఘటనలు

చేపట్టారు. రాజ్యసభలో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, రాజీనామా చేయాలని ఇండియా కూటమి ఎంపీలు డిమాండ్ చేశారు. అయితే బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని బీజేపీ ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఇవాళ ఉదయం పార్లమెంట్ గేటు బయట నిరసనకు దిగిన రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున ఖార్గేతో కలిసి ఆయన ఆందోళనకు దిగడంతో బీజేపీ ఎంపీలు వీరిని లోపలికి రానివ్వలేదు. ఈ క్రమంలో బీజేపీ ప్రతాప్ సారంగి కింద పడిపోయారు. గాయపడ్డ ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. రాహుల్ గాంధీ తనను నెట్టేశారంటూ ప్రతాప్ సారంగి చేసిన ఆరోపణలపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిజానికి, బీజేపీ ఎంపీల బృందం తనను తరిమికొట్టి బెదిరింపులకు పాల్పడిందని, కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గేను కూడా బెదిరించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. తాను నేను లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు బీజేపీ ఎంపీలు తనను అడ్డుకునేందుకు ప్రయత్నించారని, దూరంగా నెట్టివేసి బెదిరించారని రాహుల్ తెలిపారు. పార్లమెంట్ లోకి వెళ్లే హక్కు తనకు ఉందన్నారు. అటు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా తనను బీజేపీ ఎంపీలు అడ్డుకున్న వీడియోల్ని షేర్ చేశారు.

### కలలో కూడా ఆ పని చేయమన్న

ఏనాడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎంతో గౌరవించిందని అమిత్ షా తెలిపారు. ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా ఉన్న నా ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో ఉంది. కలలో కూడా అంబేద్కర్ ఆలోచలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి వచ్చా. ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించింది కాంగ్రెస్. ఆ వాస్తవాలన్నీ బయటకు రాగానే కాంగ్రెస్ తన పాత ట్రిక్కులను ఉపయోగించి వాస్తవాలను వక్రీకరిస్తుంది అని అమిత్?షా ధ్వజమెత్తారు. అంతకుముందు అమిత్ షాపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శలు చేశారు. అంబేద్కర్‌పై ప్రధాని మోడీకి గౌరవముంటే తక్షణం అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షాను సమర్థిస్తూ మోడీ ట్వీట్లు చేయడాన్ని ఖర్గే తప్పుబట్టారు. అమిత్ షా ఏం చెప్పారో టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశం మొత్తం చూసిందన్నారు. ఆయన మాటలు కేవలం మనుస్మృతిలో మాత్రమే ఉంటాయని విమర్శించారు. అలాంటి వాటిని అంబేద్కర్ ఎప్పుడూ సమర్థించలేదని ఖర్గే చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విమర్శలపై ప్రధాని నరేంద్ర మోడీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీ చేస్తే.. కాంగ్రెస్ ఆయనను ఓడించిందని మండిపడ్డారు. అంబేద్కర్ కేంద్రమంత్రి పదవి నుంచి వైదొలగడానికి కారణం కాంగ్రెస్ పార్టీనేనని ధ్వజమెత్తారు. అంబేద్కర్ ఫొటోను పార్లమెంటులో పెట్టనివ్వలేదన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మండిపడ్డారు. ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సేనని ధ్వజమెత్తారు.

### కొంత మందికి అంబేడ్కర్ పేరు నచ్చదు

వింటేనే అలర్జి అని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజకీయ మేధావి అని, ఆయన ఎవరూ సాటి లేరని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంటూ ఆయన పేరును మన హృదయాలతోపాటు పెదవులపై ఆనందంతో జపిస్తూనే ఉంటామని హీరో విజయ్ పేర్కొన్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ.. అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్.. అని ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలచుకుంటే ఏడేడు జన్మలు వారికి స్వర్గంలో స్థానం లభిస్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో షా వ్యాఖ్యలతో ఉభయ సభల్లోనూ నిరసనలు పెల్లుబికాయి. హోంమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని పట్టుబట్టాయి. ఇదే క్రమంలో మోడీ అమిత్ షా వ్యాఖ్యలను సమర్థించారు. అంబేద్కర్‌ను ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అవమానించిందో అమిత్ షా బహిర్గతం చేశారని వరుస ట్వీట్లలో తెలిపారు. హోంమంత్రి వాస్తవాలు చెబుతుంటూ కాంగ్రెస్ ఉలికి పడుతోందని పేర్కొన్నారు. మరోవైపు.. ప్రతిపక్షాల రాజీనామా డిమాండ్‌పై షా కూడా స్పందించారు. తన రాజీనామా కాంగ్రెసకు సంతోషాన్ని ఇస్తుందన్నుంటే రాజీనామా చేస్తానని చెప్పారు. కానీ.. ఇది ఎప్పటికీ సమస్యలను పరిష్కరించబోదని అభిప్రాయపడ్డారు. దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో కొనసాగుతున్న అంశాన్ని ప్రస్తావించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన కుర్చీలో కొనసాగాలని అమిత్ షా పేర్కొన్నారు. మరోవైపు.. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను అంబేద్కర్ మనవడు ఖండించారు. ప్రకాశ్ అంబేద్కర్ స్పందిస్తూ ఆయన వ్యాఖ్యలను విమర్శించారు. సభలోని అమిత్ షా చేసిన వ్యాఖ్యల టేప్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### కేటీఆర్‌పై కేసు నమోదు

45 కోట్ల రూపాయలు చెల్లించిన హెచ్.ఎం.డీ.ఏ వ్యవహారంలో.. నాడు మున్సిపల్ శాఖ మంత్రి, హెచ్.ఎం.డీ.ఏ. ఛైర్మన్ గా ఉన్న కేటీఆర్ కేసు నమోదైంది. ఇదే సమయంలో.. ఏ2 గా మున్సిపల్ శాఖ అప్పటి ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఏ3 గా చీఫ్ ఇంజినీర్ బీ.ఎల్.ఎన్. రెడ్డి ని పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ ఉన్న సమయంలో ఈ లావాదేవీలు జరగగా.. నాడు ఈ వ్యవహారం అంతా కేటీఆర్ కనుసన్నల్లోనే జరిగిందనే ఆరోపణలు వినిపించాయి! ఇందులో భాగంగా... నాడు కేటీఆర్ ఆదేశాల మేరకే విదేశీ కంపెనీకి ఇండియన్ కరెన్సీలో డబ్బులు చెల్లించడం.. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా ఈ పనికి పూనుకోవడం.. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.8 కోట్లు పెనాల్టీ వేయడం జరిగింది! ఈ నేపథ్యంలో... వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని అంటున్నారు. నాడు ఆర్బీఐ నిబంధనలు వ్యతిరేకంగా, మరోపక్క కేబినెట్ అప్రూవల్ లేకుండా, ఫైనాన్స్ సెక్రటరీ క్లియరెన్స్ కూడా లేకుండా రూ.45 కోట్లను విదేశీ కంపెనీకి చెల్లించారనేది ప్రధాన అభియోగంగా ఉందని అంటున్నారు. కాగా.. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ పై కేసు నమోదుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇటీవల అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో.. ఈ అంశంపై సోమవారం అసెంబ్లీ కమిటీ హాలులో సీఎం రేవంత్ అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి.. సుమారు నాలుగు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించింది. అనంతరం గవర్నర్ అనుమతిని ఏసీబీకి పంపింది. శుక్రవారం అరెస్టు చేసే అవకాశం?: ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంపై కేటీఆర్ ను ఏ1 గా పేర్కొంటూ తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇందులో పొందుపరిచిన సెక్షన్స్ నాలుగూ నాన్ బెలబుల్ సెక్షన్స్ అని అంటున్నారు. దీంతో... కేటీఆర్ అరెస్టు ఎప్పుడుండొచ్చు అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో... శుక్రవారం కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో... ఈ విషయం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. నాంపల్లి కోర్టుకు కేటీఆర్ ఎఫ్.ఐ.ఆర్. కాపీ!: ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంపై కేటీఆర్ ను ఏ1 గా పేర్కొంటూ కేసు నమోదు చేసిన నేపథ్యంలో.. ఏసీబీ దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. కేసు నమోదు చేసిన అనంతరం దానికి సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్. కాపీని ఏసీబీ అధికారులు నాంపల్లి కోర్టులో సమర్పించారు. దీంతో... శుక్రవారం అరెస్టు, రిమాండ్ జరిగే అవకాశం ఉందనే ఊహాగాణాలు మొదలయ్యాయని అంటున్నారు!

## గ్రానైట్ అక్రమ దందా
# యథాతథం!

### అప్పుడు వైసిపి నేడు టిడిపి నేతలు
### లారీల నుంచి ప్రైవేటు వసూళ్లు! : రాయల్టీ ఎగవేత?



ఒంగోలు : ప్రకాశం జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణా దందా యథాతథంగా కొనసాగుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీకి గండి పడుతోంది. లారీల నుంచి కొందరు అధికార పార్టీ నేతలు అక్రమంగా కప్పం వసూలు చేస్తూ కోట్లాది రూపాయలను తమ సొంత ఖాతాల్లో వేసుకుంటున్నారు. అప్పట్లో వైసిపి నేతలు కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఇప్పుడు టిడిపి నేతలు ఈ దందా కొనసాగిస్తున్నారు. అధికారుల తనిఖీలు నామమాత్రమయ్యాయి. కొందరు పాలకపక్ష నేతలకు చెల్లింపులు జరగ్గానే ఎక్కడా ఆగకుండా వాహనాలు పోర్టుకు చేరుతున్నాయి. పోలీసు, మైనింగ్, రెవెన్యూ శాఖలకు ఎవరి వాటాలు వారికి చేరుతున్నాయనే ఆరోపణలున్నాయి. దీంతో, ప్రభుత్వానికి రాయల్టీ కట్టకపోయినా ఫర్వాలేదు%% కప్పం చెల్లిస్తే సరిపోతుందనే పరిస్థితి వచ్చింది. మొక్కుబడిగా అప్పుడప్పుడూ వాహనాలు పట్టుకొని కేసులు రాసి పెనాల్టీ వేసి వదిలేస్తున్నారు. అప్పుడూ అలాగే జరిగింది. ఇప్పుడూ అలాగే జరుగుతోంది. ఇప్పుడు పాలకపక్ష ఎమ్మెల్యేలు కొందరు తెరవెనుక ఉండి నడిపిస్తున్నారని, తన అనుచరుల ద్వారా వసూళు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చీమకుర్తి క్వారీల నుంచి ముడిరాళ్లతో లారీ బయటకు రాగానే వసూళ్లు చేస్తున్నారు. ఎన్ని నియోజకవర్గాల మీదుగా లారీ వెళుతుందో అన్ని చోట్లా కప్పం చెల్లించకతప్పడం లేదు. కప్పం కడితేనే లారీ సజావుగా పోర్టుకు చేరుతుంది. లేకుంటే కేసులను ఎదుర్కోవాల్సి వస్తోంది. రాయల్టీ కట్టకుండా ముడిరాళ్లు తరలిపోతుండడంతో రూ.కోట్లలో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో లారీకి రూ.6 వేలు లెక్కన కప్పం వసూలు చేసేవారని, టిడిపి కూటమి ప్రభుత్వంలో రూ.రెండు వేలు పెంచి రూ.8 వేలు వసూలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే, కొందరు వ్యాపారులు ప్రభుత్వానికి రాయల్టీ కట్టి రాళ్లను తరలిస్తున్నారు. ఇటువంటి వారి నుంచి కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించామని, మీకు ఎందుకు మామ్మూళ్లు ఇవ్వాలని కొందరు వ్యాపారులు అభ్యంతరం చెప్తున్నా, 'మీరు కూడా రాయల్టీ కట్టకుండా వెళ్లండి.. ఒకవేళ కట్టినా మాకు కప్పం తప్పదు' అంటూ వసూల్ రాజాలు తెగేసే చెప్తున్నారు. ఈ వ్యవహారంలో ఇటీవల గొడవలు కూడా జరుగుతున్నాయి. నేతల వద్ద పంచాయితీలు నడుస్తున్నాయి. చట్టప్రకారం వ్యాపారం చేయాలన్నా సాధ్యం కావడం లేదని కొందరు వ్యాపారులు వాపోతున్నారు. చీమకుర్తి ప్రాంతంలో 45 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఇవి అధికారంలో ఏ పార్టీ ఉంటే వారి అనుచరుల చేతిలోనే ఉంటాయి. అధికారం మారగానే లీజులు కూడా చేతులు మారుతున్నాయి. సుమారు 175 లీజులు వరకూ ఉన్నాయి. బల్లికురవ ప్రాంతంలోనూ క్వారీలు ఉన్నాయి. అక్కడ గెలాక్సీ లేదు. సాధారణ రకం రాయి ఉంది. చీమకుర్తి గ్రానైట్‌కే అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. ఇదే ఎగుమతి అవుతోంది. ఇక్కడ నుంచి కృష్ణపట్నం, చెన్నరు పోర్టుల ద్వారా చైనా, జపాన్, ఇతర దేశాలకు ఎగుమతి అవుతోంది. జిల్లా నుంచి రోజుకు 300 వాహనాల ద్వారా 3,200 క్యూబిక్ మీటర్ల ముడిరాయిని తరలిస్తున్నారని అంచనా. బయటకు వచ్చిన ప్రతి లారీకీ వసూళ్లు తప్పడం లేదు. దీంతో, రాయల్టీ ఎగ్గొట్టి రాజకీయ దందాకు కప్పం కడుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలకు, వాళ్లు చెప్పిన కొందరి ముఖ్యనేతలకు నెలలో ఇన్ని రోజులు రాళ్లను యజమానులు ఉచితంగా ఇవ్వాల్సి వస్తోంది. వాటినీ గుంపగుత్తగా అమ్మేసుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తారు. గనుల శాఖ పాత్ర నామమాత్రంగా ఉంది. అధికారులు దాడులు నిర్వహిస్తే వారిపై రాజకీయ నేతల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ వెళ్లిందని చెబుతున్నారు. అందుకే మొక్కుబడిగా కొన్ని లారీలను పట్టుకొని కేసులు రాశారనే చర్చ సాగుతోంది. రవాణా దందా కూడా ఉంది. చీమకుర్తి ప్రాంతంలోని కొందరు పాలకపక్ష నేతలు లారీకి అదనంగా రూ.1,500 వసూలు చేస్తున్నారు. ఎక్కడ నుంచి వాహనాలను అద్దెకు తెచ్చుకున్నా తమకు కప్పం కట్టాల్సిందేనంటూ తెగేసి చెప్తున్నారు. బల్లికురవ ప్రాంతం నుంచి ఎగుమతయ్యే రాళ్లకు వసూళ్ల దందా బెడద తప్పడం లేదు. 2021లో గనుల శాఖ నేతృత్వంలో నిఘా విభాగం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అడపాదడపా 2,285 వాహనాలనుపైగా పట్టుకొని రూ.206 కోట్లు జరిమానా వసూలు చేశారు.

## ప్రజాక్షేత్రంలో అనునిత్యం పోరాడిన కుటుంబం

# ఆదిరెడ్డి కుటుంబం

**27 శాతం కమిషన్ ఉంటేనే గాని భరత్ రామ్ ప్రారంభోత్సవాలు చెయ్యలేదు.. అవినీతికి కేరాఫ్ అడ్రస్ భరత్ రామ్**

**భరత్ రామ్ నీఅవినీతి భాగోతాలన్నీ ప్రజలకు తెలుసు.. ప్రజా నాయకుడు ఎవరో... ప్రజా భక్షకుడు ఎవరో ప్రజలకు తెలుసు**

**మంచి ఆలోచనలతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందుకు వెళుతున్నారు..**

**30 ఏళ్లు ఆయనే ఎమ్మెల్యే... కాబోయే మంత్రి కూడా : మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు**

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: అధికారంలో ఉండగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చేసిన అవినీతి, అరాచకాలన్నీ ప్రజలకు తెలుసని, అందువల్లే నాడు గాల్లో నెగ్గిన అతడిని ప్రజలు గాల్లోనే ఉంచేశారని తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదిర్శి బుడ్డిగ రాధా, ఆర్యాపురం బ్యాంక్ డ్కెరెక్టర్ బుడ్డిగ రవి అన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుడ్డిగ రాధా మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మంచి ఆలోచనలతో ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై భరత్ రామ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆదిరెడ్డి వాసును ఈవీఎం ఎమ్మెల్యే అంటూ గాలి ఎంపీ హీనమైన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఆదిరెడ్డి వాసుకు 72 వేల మెజారిటీ వచ్చిందని విషయం గుర్తుంచుకోవాలని భరత్ రామ్‌కు సూచించారు. ఇసుకలో రోజుకు 24 లక్షలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు వస్తోందని, వచ్చిన ఆ డబ్బును లెక్కపెట్టేందుకు మూడు కౌంటింగ్ మెషిన్లు వినియోగిస్తున్నారని భరత్ రామ్ చేసిన వ్యాఖ్యలను ఖండిరచారు. గతంలో ఆదిరెడ్డి వాసు కు సీటు రాదని భరత్ రామ్ అనేవాడని, చంద్రబాబు, లోకేష్ మాట్లాడుతుంటే భరత్ రామ్ వారి గదిలోకి దూరి వారి మాటలు విన్నట్టు ఇసుకలో డబ్బులు వచ్చేస్తున్నాయన్న భ్రమలో ఉన్న భరత్ రామ్ ఆ డబ్బును లెక్కిస్తున్నప్పుడు గదిలో ఉన్నాడేమోనని ఎద్దేవా చేశారు. తండ్రి సమానుల్కెన ఆదిరెడ్డి అప్పారావుకు చెప్పు చూపించినప్పుడే భరత్ పతనం ప్రారంభమైందని, భరత్ తండ్రి మార్గాని నాగేశ్వరరావు సంస్కారం ఉన్నవారని, భరత్ సంస్కార హీనుడని మండిపడ్డారు. లిక్కర్ షాపుల నుంచి నెలకు రూ. 14 లక్షలు ఆదిరెడ్డి వాసుకు అందుతున్నాయన్న భరత్ రామ్‌కు ప్రస్తుతం నష్టాల్లో ఉన్న ఆ మద్యం షాపులను తీసుకునే దమ్ముందా అని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు అతను తీసుకున్నట్టే ఆదిరెడ్డి వాసు కూడా కమీషన్లు తీసుకుంటున్నాడన్న భ్రమలో భరత్ రామ్ జీవిస్తున్నాడని, ఆ అవసరం ఆదిరెడ్డి కుటుంబానికి లేదని స్పష్టం చేశారు. మంచి ఆలోచనలతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందుకు వెళుతున్నారని, భాస్కర్ నగర్ భూ మాఫియాపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో చర్చ పెట్టారని, గంజాయి, బ్లెడ్ బ్యాచ్‌లకు సంబంధించిన 80 మందిని లోపల వేయించారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా వేదిక, మహిళల రక్షణ కోసం మీ భద్రత %-% మా బాధ్యత కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, మహిళ రక్షక్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. మరో 30 ఏళ్లు రాజమండ్రికి ఆయనే ఎమ్మెల్యేగా ఉంటారని, మంత్రి కూడా అవుతారని ధీమా వ్యక్తం చేశారు. బుడ్డిగ రవి మాట్లాడుతూ సొంత వర్గాని చెందిన హాస్య నటులు రేలంగి, బీసీల కోసం పోరాడిన దొమ్మేటి విగ్రహాలు పెట్టలేని, అలాగే దళితులకు ఏనాడు ఏం చేయని భరత్ రామ్‌కు బీసీలు, దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఆ రెండు విగ్రహాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసే పెట్టించారన్నారు. జెఎన్ రోడ్డులోని ప్రభు తోటలో 18వ తేదీన జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. అక్కడ కొన్ని తీర్మానాలు చేయగా వాటి అమలు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై నిందలు వేస్తే ఆకాశం పై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఆవ భూములు, కో ఆపరేటివ్ బ్యాంక్ లో భరత్ రామ్ చాలా అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు బయట చాలా బలంగా వినిపిస్తున్నాయన్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటూ వెళుతున్న అమరావతి రైతులపై దాడి చేసిన ఘనుడు భతర్ రామ్ అని, అలాంటి హీనుడు భరత్ రామ్‌కు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఆదుకునే కుటుంబం ఆదిరెడ్డి కుటుంబంపై వ్యాఖ్యలు చేసే ముందుకు ఆలోచించి మాట్లాడాలని సూచించారు. దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ మతిభ్రమించి ఖాళీగా ఉంటున్న గాలి ఎంపీ భరత్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. సొంత పార్టీలోనే అతని పరిస్థితి అతనికే అర్థం కావడం లేదన్నారు.



అతని సొంత పార్టీ తరపున చేపట్టే కార్యక్రమాలకే అతడినికి పిలవడం మానేశారని, ఒకరిద్దరు తప్పితే అతని చుట్టూ ఇంకెవరూ ఉండడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆ అధికార మదంతో ఇన్నీసుపేట బ్యాంకు చ్కెర్మన్ కోళ్ళ బాబుతో బలవంతంగా వైకాపా కండువా వేయిస్తే భరత్ రామ్ ప్రవర్తన నచ్చక కోళ్ళ బాబు ఆ పార్టీని వీడి బయటకు వచ్చేశారన్నారు. అలాగే చల్లా శంకరరావు, కొయ్యల రమణ, బుడ్డిగ రవి ఇలా ఎంతో మందిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవాలి చూశాడని ఆరోపించారు. చనిపోయే వరకూ అతని కోసమే పని చేసిన వైకాపా నాయకుడు కడలి వెంకటేశ్వరరావు మృతి చెందితే కనీసం పరామర్శకు కూడా వెళ్ళలేదని, ఆయన కుటుంబానికి నేను ఉన్నానంటూ భరోసా కూడా ఇవ్వలేని హీనుడు భరత్ రామ్ సిగ్గుండాలంటూ ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కడలి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ఎవరికి ఇబ్బంది వచ్చినా అండగా ఉండే నాయకుడు ఆదిరెడ్డి వాసు అని స్పష్టం చేశారు. ప్రజా నాయకుడు ఎవరో... ప్రజా భక్షకుడు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చేయదన్నారు. అందుకే భరత్ రామ్ ఇంకా హాయిగా తిరుగుతున్నాడని, భరత్ర రామ్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. ఆదిరెడ్డి కుటుంబంపై ఇంకొకసారి లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ చూస్తూ ఊరుకోమన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు తవ్వా రాజా,దాస్యం ప్రసాద్, కోకోనట్ వాసు,కోసూరి చండీప్రియ,కొరిమిల్లి విజయ్ శేఖర్,ఊర్లంకల లోకేష్, గొర్రెల రమణి,కర్రి కాశి,మళ్ల వెంకరాజు,శ్యామ్ పాల్గొన్నారు.

## సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ అభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన తెలిపారు. మండలంలోని 12 గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులు హాజరుకావాలని ఆమె కోరారు.

### కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలు

## అమ్మితే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** కృత్రిమ కోత సృష్టించి రైతులకు అధిక ధరలో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ ఎరువుల దుకాణాల యజమానులకు హెచ్చరించారు. మండల కేంద్రమైన రాయవరంలో గురువారం రైతు సేవ కేంద్రంలో మండలంలో ఉండే ఎరువులు మరియు పురుగు మందుల వ్యాపారస్తులకు మీటింగ్ నిర్వహించినట్లు మండల వ్యవస్థ అధికారి కే ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులకు తగు సూచనలు ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా లైసెన్స్ ఉన్న ప్రతి వ్యాపారస్తులు ఎరువులు తప్పనిసరిగా పెట్టి రైతులకు ఇవ్వాలని తెలియపరుస్తూ ఎరువులకు సంబంధించి ఎటువంటి కృత్రిమ కొరత సృష్టించిన అదేవిధంగా అధిక ధరలకు అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది. అదేవిధంగా అనుమతి ఉన్న ఎరువులను పురుగుమందులను మాత్రమే విక్రయించాలని అమ్మిన ప్రతి రైతుకు కూడా బిల్లు ఇవ్వాలని తెలియపరిచారు. రైతుకు అమ్మిన ప్రతి బస్తా కూడా డి బి టి నందు తప్పనిసరిగా చూపించవలెను. తదుపరి వారి యొక్క స్టాక్ రిజిస్టర్ లను ఇన్వాయిసులను బిల్లు పుస్తకాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారి శివశంకర్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

### పరస్పర అంగీకారంతో సమస్యలు

## పరిష్కారం అవుతాయి



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గ్రామాలలో రైతుల పరస్పర అంగీకారంతో వ్యవహరించినప్పుడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తాసిల్దార్ ఐపి శెట్టి అన్నారు. మండలంలోని వెంటూరు లో గురువారం తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో తలెత్తిన బూ హెచ్ తగ్గులను సరి చేసుకునేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను ఏర్పాటు చేసిందని అన్నారు. సరిహద్దు తగాదాలను రైతులు పరస్పరం అంగీకారంతో పరిష్కరించుకోవచ్చు అన్నారు. వివిధ సమస్యలపై 10 అర్జీలను వచ్చాయని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ సర్వేలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అర్ధాకలితో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం ప్రతినిధి మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికులు అర్ధాకలితో బతుకీడుస్తున్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాలలో 199 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అనేక హామీలు గుప్పించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని ఇంజినీరింగ్ విభాగం కార్మికులు ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 9న సమ్మె చేపట్టారు. 10 రోజుల అనంతరం చర్చలకు పిలిచిన ఉన్నతాధికారులు నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో 19వ తేదీ నుంచి తాత్కాలికంగా వాయిదా వేశారు. ప్రస్తుత ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. కార్మికుల సమ్మెపై ఉక్కుపాదంకార్మికుల సమ్మెపై ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపడం పలు విమర్శలకు దారి తీసింది. ఈ నెల 9వ తేదీ తొలి రోజు మున్సిపల్ కార్యాలయం గేటు పక్కన కార్మికులు ఆందోళన చేశారు. పోలీసు అనుమతులు లేవని తేల్చిచెప్పటంతో తప్పనిసరి పరిస్థితులో ఎదురుగా గల అన్న క్యాంటీన్ వద్ద నిరసన తెలుపుతున్నారు. బరకాలతో టెంటు ఏర్పాటు చేసుకుని ఆందోళనలను కొనసాగించారు. అయితే సాయంత్రం 5 గంటల తర్వాత ఎవరూ ఉండకూడదని పోలీసులు



హెచ్చరించడంతో టెంటును సైతం తొలగించడం పాలనా యంత్రాంగం తీరుకు దర్పణం పట్టింది. రాష్ట్ర స్థాయిలో ఉద్యమించడంతో ఉన్నతాధకారులు ఈ నెల 17న ఎట్టకేలకు అమరావతిలోని ఉన్నతాధికారులు చర్చలకు పిలవడంతో కార్మికులు తమ డిమాండ్‌లను విన్నవించారు. కార్మికుల డిమాండ్‌లను తెలుసుకన్న ఉన్నతాధికారులు నెల రోజుల వ్యవధి కావాలని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామనటంతో కార్మికులు సమ్మెను తాత్కాలిక వాయిదా వేశారు. అయితే నెల రోజులలో పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామంటూ స్పష్టం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 199 మంది కార్మికులురాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో 180 మంది, కొవ్వూరు మున్సిపాలిటీలో 13 మంది, నిడదవోలు మున్సిపాలిటీలో ఆరుగురు చొప్పున ఇంజినీరింగ్ వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా కార్పొరేషన్, మున్సిపాలిటీలలో వీధిలైట్లు, తాగునీటి కుళాయిలు, పార్కులలో విధులు నిర్వహిస్తారు. చెత్త ట్రాక్టర్లు, లారీలు నడిపే డ్రైవర్లుగ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫిట్టర్‌లుగా పని చేస్తున్నారు. గత 20 ఏళ్ల సర్వీసు ఉన్న వారికి సైతం ప్రభుత్వం నెలకు కేవలం రూ.15 వేల నుంచి రూ.18 వేల చొప్పున వేతనం చెల్లిస్తోంది. టెక్నికల్ వర్కర్లకు రూ.29,200, నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ.24,500 చొప్పున జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసన



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** యంత్రాంగం డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హెూమ్ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై గురువారం పలుచోట్ల నిరసనలు చేపట్టారు. రాజమహేంద్రవరం కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టికె.విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అమిత్‌షా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పట్నాల శ్రీనివాస్, పిసిసి సభ్యులు అబ్దుల్లా షరీఫ్, డాక్టర్ వడియార్, తడాల కొండరాజు, బిల్డర్ బాబి, ప్రభాకర్ చౌదరి, దొంతుమల్ల రామ్‌కుమార్, శాఖ పుల్లారావు, దెయ్యాల రాజు, జాల నటరాజ్, పిఎస్ఎన్ రాజు, మహమ్మద్ అలీ, షేక్ జయలలిత పాల్గొన్నారు.అమిత్‌షా తక్షణం రాజీనామా చేయాలని స్వతంత్ర జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని, రాజ్యాంగాన్ని అమలు చేయవలసిన చట్ట సభలో రాజ్యాంగ నిర్మాతను, దేశ భవిష్యత్ ప్రదతను అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షాను చట్టసభ నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపికి మాతృ సంస్థలైన జనసంఘ్, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం ఆవిర్భవించినప్పటి నుంచి, రాజ్యాంగంపైన, రాజ్యాంగ నిర్మాతపైన వ్యతిరేక తీర్మానాలు, ప్రకటనలు చేస్తూనే ఉన్నారన్నారు. గోకవరం అమిత్‌షా వ్యాఖ్యలు ఎస్సి, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ పరిధిలోనికి కచ్చితంగా వస్తాయని ప్రముఖ న్యాయవాది గుల్లా ఏడుకొండలు అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను దేశమంతా ఖండించాలన్నారు. అమిత్ షా ఉన్నతమైన కేంద్ర హెూమ్ మంత్రి పదవికి ఎంత మాత్రం అర్హుడు కాదన్నారు. నిడదవోలు అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను నిడదవోలు చర్చిపేట సెంటర్‌లో గురువారం దహనం చేశారు. అమిత్‌షా చిత్రంపై చెప్పులతో కొడుతూ రాజీనామా చేయాలని నినదించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో నిమ్న జాతుల ప్రజలకు గౌరవ స్థానం కల్పించిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు.

## రఘువపురం గ్రామ రెవెన్యూసదస్సుకు అకస్మంగా కలెక్టర్

**రైతులకు సంతృప్తి సమాధానమివ్వండి**

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూసదస్సులను సమర్థవంతంగా నిర్వహించి రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యేలా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.గురువారం కోరుకొండ మండలం రఘువపురం గ్రామ రెవెన్యూ సదస్సును ఆమె ఆకస్మిక సందర్శించి, రైతుల అభిప్రాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో డిసెంబరు 12 నుంచి జనవరి 8వరకూ గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో రూట్ మ్యాప్ సిద్ధం చేసామన్నారు.గ్రామాల్లో



రెవెన్యూసదస్సు నిర్వహించే సమయంలో రెవిన్యూ,సర్వే అధికారులు,సిబ్బంది ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. ఆయా గ్రామాలకు చెందిన భూ సంబంధిత రికార్డులను అందుబాటులో ఉంచి, అర్జీ దారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఇప్పటికీ 101 గ్రామాల్లో రెవిన్యూసదస్సులు నిర్వహించి,ప్రజలనుంచి 1235 అర్జీలు స్వీకరించి,వాటిలో 183 పరిష్కరించినట్లు తెలిపారు. అర్జీలు పరిష్కార విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. సమస్యలు ఉన్న రైతులను కూర్చుండబెట్టి వారు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలన్నారు.ఈరోజు 12 మంది అర్జీలు ఇవ్వడం జరిగిందని,ఇప్పటివరకు మండలంలో 49 అర్జీలను స్వీకరించినట్లు కలెక్టర్కు సుస్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుస్వాగతం, రీ సర్వే డిటి రజని, ముంద్రు గాంధీ, నాంబతుల జయశ్రీ, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గేమ్ చేంజర్ చిత్రం జనవరి 10న రిలీజ్

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గేమ్ చేంజర్ చిత్రం జనవరి 10వ తారీఖున రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే, సినిమా ప్రమోషన్‌ల కోసం చర్చించుకుని, ట్విట్టర్ ఫేస్బుక్ వాట్సప్ సోషల్ మీడియా మరియు ఆఫ్లైన్‌లో ప్రమోషన్ చురుగ్గా చేయడంతో కోనసీమ రామచరణ్ యువశక్తి ఇంచార్జ్ మంచాల నోకేష్ రెబల్ స్టార్ రామ్ చరణ్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నోకేష్ మాట్లాడుతూ మెగా అభిమానుల దేవాలయం చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ & ఐ బ్యాంక్‌లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ని మర్యాదపూర్వకంగా కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.



## ముమ్మిడివరపు బాపిరాజు తాత మృతి

### ఎమ్మెల్సీ తోట పరామర్శ

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట టౌన్ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు తాత ముమ్మిడివరపు బాపిరాజు( 87) బుధవారం మృతి చెందారు. సమాచారం అందుకున్న మండపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ గౌ॥ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గురువారం టౌన్ కన్వీనర్ బాపిరాజు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ,కౌన్సిలర్‌లు పోతాం శెట్టి ప్రసాద్, పిల్లి శ్రీనివాస్, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకె గంగాధర్, పెంకె వెంకట్రావు, అధికారి శ్రీనివాస్, సాధనల శివ భగవాన్, సిరంగు శ్రీను, తణుకు అశోక్,మెండు మురళీ, పోలమాల సత్తి బాబు, గునిపె ఆనంద్, మీగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





శుక్రవారం 20/డిసెంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్

## ఖాళీ స్థలాల యజమానుల నిర్లక్ష్యం

- సకాలంలో ఖాళీ స్థలం పన్ను చెల్లించకపోతే జప్తు
- కమిషనర్ టివి రంగారావు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మునిసిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఖాళీ స్థలాలు పన్నులు చెల్లించక పోతే ఆ స్థలాన్ని జప్తు చేస్తామని మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు.రెవిన్యూ సిబ్బంది,వార్డు అడ్మిన్లతో గురువారం ఆయన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేటలో ఉన్న ఖాళీ స్థలాల యజమానులు వాటికి సంబంధించిన పన్నులు కట్టలేదని ఏళ్ల తరబడి పన్ను బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేశామని చెప్పారు.కాగా ఆయా ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తుప్పలు పెరిగి పాములు కూడా వస్తున్నాయని సమీప ఇళ్ళ యజమానుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయాన్నారు. ఆయా ఖాళీ స్థలాలు యజమానులు తక్షణమే వాటిని తొలగించుకోవాలని పేర్కొన్నారు. ఒకవేళ తొలగించక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా వార్డుల్లో రెవెన్యూ సిబ్బంది,వార్డు అడ్మిన్ కార్యదర్శులు వార్డులో తిరిగి ఖాళీ స్థలాలు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెత్త పిచ్చి మొక్కలు వున్న స్థలాల యజమానులు నుండి జరిమానాలు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అర్ వో కే వి ఎస్ శాస్త్రి, అర్ ఐ అందే శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాసరావు, వార్డు అడ్మిన్లు, సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

### భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే దిశగా డిమాండ్‌కు అనుగుణంగా

# ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియ ఉండాలి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే దిశగా డిమాండ్‌కు అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు గురువారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సెమీ మెకనైజ్డ్ ఇసుకరీచుల టెండర్ కండిషన్స్ అంశం, కొత్తగా గుర్తించిన ఇసుక రీచుల అనుమతులు జారి గురించి, పట్టా భూము లలో ఇసుక త్రవ్వకాలు నిర్వహణపై చర్చ, చింత లూరు లంక రీచ్ నుంచి ఇసుక త్రవ్వకాలు నిర్వ హణ , మల్లేశ్వరం ఇసుక రీచు నిర్వహణ, మండల ప్రాంతీయ, స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు బలోపేతం ఇసుక లభ్యత, సరఫ రా అంశాల పురోగతిపై సమీక్షించారు. జిల్లా వ్యా ప్తంగా ప్రస్తుతం ఎనిమిది రీచ్‌లలో మనుషుల ద్వారా ఇసుక త్రవ్వకాలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. వీటిలో పులిదిండి, ఆత్రేయ పురం ఊబలంక, వద్దిప ర్రు-2, పొడగట్లపల్లి, అంకంపాలెం -2, నార్కెట్ మిల్లి కపిలేశ్వరపురం ఓపెన్ రీచులలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నా యన్నారు. టెండర్ల ద్వా రా ఇసుక త్రవ్వకాల కొరకు నియమించిన ఏజెన్సీలు వర్క్ ఆర్డర్ ఇచ్చిన మూడు రోజు లలో తప్పని సరిగా తవ్వకాలు ప్రారం భించేలా చర్యలు చేప ట్టాలని ఆయన అధికా రులను ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డ్ లకు ఇసుకను తరలించి అందుబాటులో ఉంచు తూ యధావిధిగా విక్ర యాలు కొనసాగించాల న్నారు ఇసుక వంటి సహ జవనరుల వెలికితీత విని యోగంలో గనులు భూగర్భ శాఖ పాత్ర కీలకమన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊత%శీ% ఇచ్చే విధంగా ఉచిత ఇసుక పాలసీ నీ పారదర్శకంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. అనుమ తించిన ఇసుక రీచుల నుండి త్రవ్వకాలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ సరఫరా కై చర్యలు గైకొనాలన్నారు. ఉచిత ఇసుకను తీసుకువెళ్లి ఎవరైనా విక్రయించడం నిల్వ చేస్తున్నట్లు గుర్తించిన యెడల చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు గ్రామ పరిధిలో వ్యక్తిగత అవస రాలకు సమూహ నిర్మాణ పనులకోసం



వినియోగ దారులు ఇసుకను ఎడ్ల బండి లేదా ట్రాక్టర్ ద్వారా మనుషుల ద్వారా తవ్వ కాలు నిర్వహించి తరలిం చుకోవాలన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణా నిల్వ బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లయితే కేసులు బనాయించి చర్యలు చేపట్టాలన్నారు ఎన్ఫోర్స్మెంట్ లు మరింత బలోపేతం చేయాలని అదేవిధంగా కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను పూర్తి స్థాయిలో నిరోధించాల న్నారు. ఉచిత ఇసుక సరఫరాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రవర్తిం చిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఏజెన్సీ రోజువారీగా కనీసం 500 మెట్రిక్ టన్నుల ఇసుక త్రవ్వ కాలు నిర్వహించాలని అంతకన్నా తక్కువ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తే ఏజెన్సీని రద్దు చేయడం జరుగుతుంద న్నారు.నూతనంగా వశిష్ట గౌతమి నదులలో ఏడు రీచ్ లను గుర్తించడం జరిగిందని, వాటిలో పేరవరం, వెలిచేరు, రాజ వరం, గోపాలపురం 1,2, మెర్లపాలెం, తాడిపూడి రీచులు ఉన్నాయన్నారు. పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సంబంధిత పట్టాదారుని ద్వారా దరఖాస్తులు స్వీకరించి సర్వే, తదితర అ నుమతుల కొరకు చర్య లు చేపట్టాలన్నారు. నూ తనంగా ప్రతిపాదించిన రీచులకు నదీ సంరక్షణ అధికారి అనుమతి డీజీపీఎస్ సర్వే, మైనింగ్ ప్లాను పర్యావరణ అను మతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నూతనంగా ప్రతిపాదిం చిన రీచులలో బల్క్ వినియోగదారుల కొరకు అన్ని విధాల ఆమోదయో గ్యమైన ఒక సెమీ మెకానై జెడ్ రీచ్ ను ఎంపికచే యాలని ఆదేశించారు. రవాణా చార్జీలు ఎక్కువ గా వసూలు చేస్తున్నారనే అభియోగాలు ఇకపై ఉత్పన్నం కాకుండా కమిటీ నిర్దేశించిన ధరలు నిర్దిష్టంగా పాటించే విధంగా లారీలు ట్రాక్టర్ల యాజమాన్యాల తో సమావేశం నిర్వహించి నిర్దేశిత ధరలు వసూలు చేసేలా చర్యలు తీసు కోవాలని జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు ను ఆదేశించారు. సమ యపాలన రవాణాలో జాప్యాలు నిరోధానికై ప్రతి స్టాక్ యార్డ్ లో కనీసం రెండు జెసిబిలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గోదావరి నదిలో వంతెనలు, ఇతర నిర్మాణాలు కట్టడాలు ఉన్నచోట్ల వాటికి 500 మీటర్ల పరిధిలో ఎటువంటి త్రవ్వకాలు నిర్వహించ రాదని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, జిల్లా గనులు భూగర్భ శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, ఆర్డీవోలు పి శ్రీకర్, డి అఖిల, అడ్మిన్ ఎస్పి ప్రసాద్, డిపిఓ శాంత లక్ష్మి ఆర్ అండ్ బి .ఎస్ ఇ. బి రాము, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ ఇ. సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ సు విజయ్, రియాల్టీ ఇన్స్పె క్టర్ టి సుజాత తదిత రులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

### జాతీయ స్థాయిలో భాష్యం విద్యార్థుల ప్రతిభ



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** న్యూఢిల్లీ ఇందిరాగాంధీ స్టేడియం నందు ఇండియన్ మాస్టర్ వి.మారుతీ ప్రసాద్ 8వ డాన్ అద్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో రావులపాలెం భాష్యం స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.కోచ్ గుబ్బల సుబ్రహ్మణ్యం అద్వర్యంలో తైక్వాండో పోటీలో పాల్గొనిన విద్యార్థులు కె.శరత్ తేజ కలర్ బెల్ట్ 31-35 కేజీల విభాగం లో గోల్డ్ మెడల్, వివేక్ వెంకట సాయిష్ వర్మ 50-55 కేజీల విభాగంలో రజత పతకం, జి.విష్ణు శ్రీతేజ 36-40 కేజీల విభాగంలో రజత పతకం సాధించారు. జాతి స్థాయిలో జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్ టీం ఓవరాలగా ఛాంపియన్ షిప్ గెలుపొందింది. తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఆటపాటలతో పాటు మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం పొంది ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని అన్నారు.విద్య మేధస్సుతోపాటు భవిష్యత్తును కలగజేస్తే ఇటువంటి మార్షల్ ఆర్ట్స్ ఆరోగ్య పరిరక్షణ కల్పిస్తాయని అన్నారు.తల్లిదండ్రులు గురువులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి తమ ప్రతిభ కనబరిచేందుకు ప్రోత్సహించవలసినదిగా



కోరారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ గుబ్బల సుబ్రహ్మణ్యంను సత్యానందరావు ప్రత్యేకంగా అభినందించారు.భాష్యం స్కూల్ జోనల్ ఇంచార్జ్ జె.శ్రీనివాసరావు విద్యార్థులకు కోచ్ సుబ్రహ్మ ణ్యంకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే సత్యానందరావు స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ జే సూరిబాబు చాంప్స్ ప్రిన్సిపాల్ జ్యోతిభవాని, కె.సాయి కిరణ్‌తో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బుల్లియ్య



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మాచవరం సర్పంచ్ నాగబత్తుల శాంతకుమారి సుబ్బారావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు గురువారం వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

## సారా పులుసు ధ్వంసం

**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం పెద్దాపురం మండలం తూర్పు పాకలు గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.



## విద్యార్థి స్థాయి ఆధారంగా బోధన చేయాలి

### - జ్ఞాన జ్యోతి డిఆర్పిల మూడు రోజుల శిక్షణ ప్రారంభం

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి స్థాయి ఆధారంగా బోధన చేసినప్పుడే విద్యార్థి అభ్యసన స్థాయిలు మెరుగుపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా సూచించారు. జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ డిఆర్పి పునః చరణ మూడు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ముమ్మిడివరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమంలో డిఈఓ డాక్టర్ సలీం భాషా మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థి స్థాయికి వెళ్లి ఆసక్తికరంగా బోధన చేసినప్పుడే విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరుగుతుందన్నారు. అంకితభావంతో విధి నిర్వహణ చేసిన ఉపాధ్యాయులపై సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.ఝాన్సీ రాణి మాట్లాడుతూ డిఆర్పిలకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించడం ఒక చక్కని అవకాశం అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్స్ కోఆర్డినేటర్ సీనియర్ ఎంఈఓ బొజ్జ రమణశ్రీ మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తిరిగి క్షేత్రస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో 22 మండలాల నుంచి 62 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, 54 మంది



అంగనవాడి సూపర్వైజర్లు ట్రైనింగ్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల శిక్షణ అనంతరం తిరిగి మండల స్థాయిలో డీఆర్పీలు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో టైప్ లెక్చరర్ కళావతి, ఐసిడిఎస్ పిఓ విజయశ్రీ మాట్లాడారు. అనంతరం డిఆర్పిలకు ఫోల్డర్, పుస్తకం, పెన్‌తో కూడిన కిట్లను అందజేశారు. సమావేశంలో డిసిఈబి సెక్రెటరీ బి.హనుమంతరావు ఎంఈఓ 2 ఆర్ ఉదయభాస్కరరావ, పాఠశాల హెచ్ఎం సిహెచ్.పరిమళ, కీ రిసోర్స్ పర్సన్స్ జే.కళావతి, విజయశ్రీ, కె.వి.ఆర్ తాతాజీ, పి.నిర్మల కుమారి, వి.వరాహలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాల ఆకస్మిక తనిఖీ:**

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా గురువారం ముమ్మిడివరం జడ్పీ బాలికలు ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న పరీక్షలు నిర్వహించిన పరిశీలించారు అన్ని తరగతి గదులను పరిశీలించి శానిటేషన్ పై శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని హెచ్ఎం సిహెచ్.పరిమళకు సూచించారు. పాఠశాల నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉప్పాడ కొత్తపల్లి మండలం, రమణక్కపేట గ్రామంలో పదవ తరగతి విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైనం... యధా విధిగా స్కూలుకు వెళ్లేందుకు సిద్ధమైన చింతపల్లి నైపుణ్య (16) ఉదయం నిద్ర లేచినప్పటి నుండి తను పనులు తాను బాగానే చేసుకుందని, స్కూల్‌కి వెళ్లేందుకు తల్లితో కుమార్తె జడలు కూడా వేయించుకుందని వాపోతున్న తల్లి చింతపల్లి సుభాషిణి... ఇంతలో ఏమైందో ఏమో తెలియడం లేదని, ఇంటి బయట కుమార్తె విగత జీవిగా పడి ఉండడం చూసి ఏం చేయాలో అర్థం కాలేదని కన్నీరు మున్నీరవుతున్న తల్లి సుభాషిణి... విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు



సదరు బాలికను హుటాహుటిన పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు... అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజల ప్రాణాలు కాపాడుతున్నాం..

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా తక్షణ ఆర్థిక సాయం..
- వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది..
- రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** సీఎంఆర్ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) ద్వారా ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతున్నామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోడూరుపాడు రూరల్ మండలం అల్లవరానికి చెందిన తలసేమియాతో బాధపడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) చెక్కును మంత్రి సుభాష్ ఆమె తండ్రి శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వం లో రాష్ట్ర ప్రభుత్వం



బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## నిరుపేదలకు రగ్గుల పంపిణీ చేసిన దేవరపల్లి తాతాజీ

**బోర్నగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్న దేవరపల్లి తాతాజీ, ప్రతి సంవత్సరం చలికాలంలో సేవారథి స్వచ్ఛంద సేవకుల రాజవొమ్మంగి వారి ద్వారా పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం కూడా తాతాజీ, కొయ్యూరు సమీపంలోని శనివారంపాడు గ్రామంలోని కొండు కుటుంబాలకు చలి రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సేవారథి స్వచ్ఛంద సేవకులు, రాజవొమ్మంగి వారు నిర్వహించారు. ఈ సందర్భంగా, తాతాజీ మాట్లాడుతూ దూర ప్రాంతంలో ఉన్నవారు పేదలకు సహాయం చేయాలనుకొనే వారికి, మా సేవారథి స్వచ్ఛంద సేవకులు, రాజవొమ్మంగి తరఫున సహాయ సహకారాలు అందిస్తామని వ్యవస్థాపకులు చోడి బాబు సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చోడి బాబు సుధాకర్, నేతుల జాషువా పాల్గొన్నారు.



### సిఐ దుర్గాప్రసాద్‌ని
## మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘం నేతలు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు సిఐ తెల్లం దుర్గా ప్రసాద్‌ని చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ముఖ్య నేతలు అధ్యక్షులు మెల్లం నాగేంద్ర, కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇటీవల కాలంలో నూతనంగా ఎన్నికయిన యూనియన్ నాయకులు సిఐ వారిని కలిసి కమిటీ సభ్యులను పరిచయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు సిహెచ్ వేణు గోపాల్, గ్రామీణ వైద్యులు సాగర్, ఆనంద్,లాడే శ్రీనివాసరావు,డేవిడ్, నక్కా విజయరత్నం,నక్కా రజని కుమార్, చదలవాడ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు. సిఐ దుర్గాప్రసాద్‌ని సత్కరిస్తున్న దళిత సంక్షేమ సంఘం యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

శుక్రవారం 20/డిసెంబర్/2024

www.viswamvoice.com






### ముమ్మర తనిఖీలు..
## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- ముమ్మరంగా వాహన తనిఖీలు రికార్డులు తప్పనిసరి
- ఎస్సై నరసింహామూర్తి
- అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజవొమ్మంగి స్థానిక అల్లూరి సీతారామరాజు జంక్షన్లో రాజవొమ్మంగి సబ్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి తమ సిబ్బందితో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాకరపాడు జడ్డింగ్ రోడ్డు మీద ప్రయాణిస్తున్న వాహనాలు తనిఖీ చేశారు. అటుగా వెళుతున్న కార్లను ఆపి డిక్కీలను తనిఖీ చేశారు. మద్యం సారా సేవించి వాహనాలు నడప రాదని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషను సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## రాజ్యాంగ చట్టబద్ధ ఎస్సీ వర్గీకరణే ఆవశ్యం

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత ప్రజా సమితి**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** షెడ్యూల్ కులం, దీని 59 ఉప కులాలు చెందిన మేము ప్రస్తుతం భారత దేశ, రాష్ట్ర జనాభాలో ఎంత మందిమి ఉన్నామనే తాజా జనగణన జరుగకుండా, వాస్తవ గణాంకాలను నిగ్గు తేల్చకుండా ప్రస్తుతం ఎస్సీల ఉప వర్గీకరణను ఏ ప్రాతిపదికన, ఏ చట్టం ప్రకారం, ఎలా చేస్తారంటూ వన్ మ్యాన్ కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ముందు రాష్ట్ర దళిత ప్రజా సమితి తన అసమ్మతి అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా షెడ్యూల్డ్ కులముల వర్గీకరణపై ప్రజలు, ఉద్యోగులు, వివిధ కుల సంఘ నాయకుల నుంచి అభిప్రాయాలు వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని కాకినాడ కలెక్టర్ కార్యాలయ వివేకానంద సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ రంజిత్ మిశ్రాను రాష్ట్ర దళిత ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి గునపర్తి అపురూప్, సమితి కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు కానేటి వెంకటరమణ, అధ్యక్షులు బత్తిన తాతాజీ, సలహాదారుడు ఎమ్మిల్లి వీరబాబు సంయుక్తంగా కలిసి వర్గీకరణకు వ్యతిరేకంగా తమ వినతి పత్రాన్ని సమర్పించారు. 1934 వ సంవత్సరంలో జరిపిన కుల జన గణనను బట్టి కాకుండా, ప్రస్తుతం కుల జన గణనను జరిపి మా లెక్కలు తేల్చండి, ఆ తారువాతనే మా వాటాలు పంచవచ్చని సమితి తన అభిప్రాయాన్ని కమీషన్ ముందు వ్యక్తం చేసింది. 2004 నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలను ఎ,బి,సి,డి లుగా నాలుగు విభాగాలుగా వర్గీకరణ చేస్తూ ఉత్తర్వును జారీ చేస్తే, ఈ వర్గీకరణ భారత రాజ్యంగానికి పూర్తిగా వ్యతిరేకం, ఇది సాధ్యంకాని అంశమని సుప్రీం కోర్టు తేల్చిచెప్పిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ వర్గీకరణను జాతీయ కమీషన్ కూడా పూర్తిగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. దాదాపు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం




చేసుకోవచ్చంటూ 2024 న ఆగస్టు 1 న 500 పేజీలతో కూడిన తీర్పును అదే సుప్రీంకోర్టు ఇవ్వడం, ఇందులో క్రిమిలేయర్ అంశాన్ని దాదాపు 200 పేజీల్లో ప్రస్తావించింది. అసలు ఎస్సీ సామాజిక వర్గీకరణ రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అంశమా, భారత దేశ అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అంశమా ? అని దళిత ప్రజా సమితి తన ధర్మ సందేహాన్ని కమిషన్ ముందు లేవనెత్తింది. వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీస్తే వారు మరలా ఎప్పటికీ కలవలేరు. విడివిడిగా ఉంటే ఉప కులాలన్నీ అగ్ర వర్ణ ప్రజల దాడులకు గురై ప్రమాదాల్లో చిక్కుకుని చివరకు జాతి అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుందని తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రస్తుత వర్గీకరణను తాము వ్యతిరేకిస్తూ ఉన్నామని, వర్గీకరణ ప్రక్రియను పార్లమెంటులో ఒక బిల్లు రూపంలో ప్రతిపాదించి చట్ట సభలో మూడింట రెండొంతుల ఆధిక్యతను సాధించిన రాజ్యాంగ బద్ధమైన వర్గీకరణనే తాము కోరుకుంటున్నామని సమితి నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

### దురుసుగా మాట్లాడిన రేంజర్
## బహిరంగ క్షమాపణలు చెప్పాలి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** (వి.ఆర్.పురం) గత వారం రోజుల క్రితం అక్రమ కలప తరలిస్తూ పట్టుబడ్డ రేంజర్ మోహిని విజయలక్ష్మి విషయంలో వాహనంలో భారీగా టేకు కలపతో చేసిన మంచాలు, దివాన్ కట్, డైనింగ్ సెట్, జిట్రేగి కలపతో చేసిన తదితర వస్తులు, జిట్రేగి మొద్దునతో పట్టుబడ్డ కేసు విషయమై నిజ నిర్ధారణ కోసం ఏటపాక ప్రతిపక్షం పత్రికా ప్రతినిధి అజయ్ కూనవరం రేంజర్ కి ఫోన్ చెయ్యగా రేంజర్ దురుసు ప్రవర్తనతో అక్రిడేషన్ కార్డు ఉంటేనే తనతో మాట్లాడాలని, కార్డు తీసుకుని తమ కార్యాలయానికి రావాలని, లేదంటే సమాచారం అడగవద్దు, మా కార్యాలయానికి రావద్దు అంటూ జర్నలిస్టు అజయ్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు ,బెదింపులు చేసిన రేంజర్ పద్ధతికి నిరసనగా, వి.ఆర్.పురం వివేకానంద ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం రేఖపల్లి టీ టైమ్ ఆవరణలో తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేంజర్ తన ఆహాన్ని ప్రదర్శిస్తూ అక్రిడేషన్ కార్డు ఉందా? ఉంటేనే మీరు మా కార్యాలయానికి రండి లేకుంటే రావద్దు అనడం పత్రిక రంగాన్ని కించపరిచి మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. దీంతో సదరు రేంజర్ వ్యవహారశైలిపై జర్నలిస్ట్ అజయ్ పట్ల దురుసుగా ప్రవర్తించిన రేజర్ సదరు పత్రిక విలేఖరి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివిజన్ స్థాయి లో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు మస్కపల్లి సత్తిబాబు, గోలి వికాస్, దాన్నాన రామారావు, ఎక్కేలా నాగేంద్ర ,బాబుకప్పల కృపారావు, బండి మహేశ్, ఎడ్ల విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

### కూనవరం సీహెచ్‌సీని సందర్శించిన
## ఏపీ మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర బృందం

**- ఆశా వర్కర్ల సేవలను ప్రశంసించిన రాష్ట్ర బృందం**

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కోతులగుట్ట సీహెచ్‌సీని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ మరియు హెల్త్ వెల్ అవేర్నెస్ సెంటర్ రాష్ట్ర బృందం బుధవారం నాడు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సూపరిండెంట్ కే మహేష్ బాబును రాష్ట్ర బృందం సభ్యులు డాక్టర్ సుబ్రమణ్యం అడిగి తెలుసుకున్నారు. కూనవరం ఎన్ఆర్‌సీ సెంటర్లో రోజుకు ఎంతమంది పిల్లలు పిల్లలు అడ్మిట్ అవుతున్నారని వారికి ఎలాంటి పౌష్టికాహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎన్ ఆర్ సి లో వైద్యాధికారి తో పాటు వైద్య సిబ్బంది పోస్టులను బట్టి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఆసుపత్రిలో నెలకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని బృందం అడిగి తెలుసుకున్నారు. ఈ ఆసుపత్రిలో రోగులకు కావలసిన సౌకర్యాలను కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్య సేవల కోసం ఆశ వర్కర్లు మంచి సహకారం అందిస్తున్నట్లు ప్రతి ప్రాంతంలో కనిపించిందని ఆయన ప్రశంసించారు ఈ సందర్భంగా కూనవరం సిహెచ్‌సీలో



ఉన్న పలువురి ఆశా వర్కర్‌తో ఆయన మాట్లాడారు వారి సేవలను బృందం ప్రశంసించి అభినందించడం జరిగింది. అలాగే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసేందుకు కూడా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కూనవరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే మహేష్‌బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ పి శ్వేత, డాక్టర్ సి.తేజ, ఎన్ ఆర్ సి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ప్రజ్వల, హెడ్ నర్స్ బి బుజ్జి, ఫార్మసీ ఆఫీసర్ దృష్టి జోగారావు,, సిబ్బంది దేవి ప్రసన్న, సుబ్బారావు, ఇందు అనసూయ, ఎన్ఆర్సి కౌన్సిలర్ కే.రమేష్ తులసి, ఎన్ హెచ్ ఎం దారయ్య, నగేష్, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీల్లో మౌలిక వసతుల కల్పన



**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎపి టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజరుకుమార్ అన్నారు. మంగళవారం కూటమి నాయకులతో కలిసి స్థానిక వాలు తిమ్మా పురం రహదారిలోని టిడ్కో గృహ సముదా యాన్ని పరిశీలించారు. గుమ్మాలు, కిటికీలు చెదలు పడుతున్నాయని, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అనేక గృహాలకు విద్యుత్ సదుపాయం సైతం లేక చీకటి పడితే కాలనీలో తిరగడానికి భయపడు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఛైర్మన్ అజరుకుమార్ మాట్లాడుతూ కాలనీవా సులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగ నాగ్, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ బలుసు వాసు, పాల్గొన్నారు.

### జాతీయ వినియోగదారుల దినోత్సవం
## అత్యంత వైభవంగా నిర్వహించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 24 తేదీ నిర్వహించబోయే జాతీయ వినియోగ దారుల దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి పౌర సరఫరాల సిబ్బందిని ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా పౌరసరఫరాల సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ నెల 24న నిర్వహించనున్న జాతీయ వినియోగదారు దినోత్సవ వేడుకల సన్నద్ధతపై సమీక్షించారు. ఏడాది నిర్దేశించిన డిజిటల్ న్యాయవిచారణ అం శంపై ప్రజల్లో సరైన అవగాహన కల్పించే విధంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేపట్టాలని జెల్ పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు వినియోగదారుల హక్కుల రక్షణ ఎంతో అవసరమైన చట్టమని తెలిపారు అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు పౌరసరఫరాలు, తూనికలు కొలతలు, ఆహార భద్రతా శాఖలపై అధికారులందరూ ఈ విషయంలో సమర్థవం తంగా పనిచేసే ప్రభుత్వా నికి మంచి పేరు తేవాలని సూచించారు. వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రతి విని యోగదా రుడు హక్కులపై అవగాహన కలిగి ఉండా లన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసర చన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలన్నారు. వినియోగదారుల హక్కులపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన తక్కువగా ఉంటుందని, అక్కడి ప్రజలకు చైతన్యం చేయాలని సూచించారు. నేటి




డిజిటల్ ప్రపంచంలో వినియోగదా రులు ప్రకటనల ద్వారా చాలా మోసపోతున్నారని ప్రతి ఒక్కరూ తమ హక్కుల పట్ల చైతన్యవంతులు కావాలన్నారు వినియోగదారుల హక్కులపై అవగాహన ఉంటే వస్తు సేవలు కొనుగోలులో మోసాల నుంచి రక్షణ పొందాల న్నారు వినియోగదారుల కు జరిగిన అన్యాయం నుంచి రక్షణ పొందడానికి ఈ చట్టాన్ని సద్విని యోగం చేసుకో వాలన్నారు వినియోగదారుల హక్కు లపై పూర్తి అవగాహన తప్పని సరిగా ఉండాలన్నారు. వినియోగదారులు ఏ వస్తువునూ గుడ్డిగా నమ్మి మోసపోకూడదన్నారు. వస్తు, సేవలు పొందే క్రమంలో హక్కులకు భంగం కలగకుండా 2020లో వినియోగదారుల హక్కుల చట్టాన్ని తీసుకువచ్చారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్,జిల్లా పూరి సరఫరాల మేనేజర్ బాల సరస్వతి,సహాయ సరఫరాధికారి శరత్ సహాయ మేనేజర్ నాగే శ్వరరావు.జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు అరిగెల బలరా మూర్తి అమరేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుంచి సిపిఎం జిల్లా మహాసభ

**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభలు ఈ నెల 20, 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు పార్టీ కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. స్థానిక యాసలపువ సూర్యారావు భవనంలో మహాసభల కరపత్రం ఆవిష్కరణ అనంతరం సిపిఎం మండల కన్వీనర్ డి.క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పాలక పార్టీలు రాజకీయ అంశాలు తప్ప అభివృద్ధి అంశాలను విస్మరించాయన్నారు. రాష్ట్రంలో పాలక, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలు గాలికి వదిలేశాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కాకినాడ సెజ్‌లో 8 వేల ఎకరాలు ఖాళీగా ఉన్నా అన్నవరంలో ఎయిర్ పోర్టుకు మూడు



పంటలు పండే భూములు సేకరించడం అన్యాయమన్నారు. నిరంతరం మతం పేరుతో రాజకీయాలు నడుపుతూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఈ జిల్లాలో ఉన్న వనరులను కాపాడుకుంటూ జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయాలో పాలకులు ఆలోచించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరాయంగా ప్రజలపై భారాలు మోపుతూనే ఉన్నాయన్నారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కాకినాడ పోర్టుపై దుష్ప్రచారం సాగిస్తూ పోర్టును నిర్వీర్యం చేస్తున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ అభివృద్ధికి చేపట్టవలసిన విధానాలను విస్మరించారన్నారు. ఏటిపట్టు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే ఏలేరు ఆధునీకరణ పనులు నేటికీ పూర్తి చెయ్యకపోవటం అన్యాయమన్నారు. 21, 22 తేదీలలో పాశీల వారి వీధిలోని కొప్పుల వెలమ సంక్షేమ సంఘ భవనంలో ప్రతినిధుల సభ ఉంటుదని, బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు నీలపాల సూరి బాబు, సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరెట్ వద్ద ఉద్రిక్తత..

**దళిత సంఘాల మధ్య ఘర్షణ..**

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ వారిని అధిక సంఖ్యలో కలక్టర్ కార్యాలయంలోకి అనుమటించి మాల మహానాడు నాయకులను కేవలం ముగ్గురినే.. అనుమటించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు.. దీంతో ఇరువురి మధ్య



ఘర్షణకు దారి తీసింది..



## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ వర్మ**

**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** నేడు కోరుకొండ మండలంలో 33/11కేవీ కోరుకొండ సబ్ స్టేషన్ వార్షిక మరమత్తులు నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు రాజమహేంద్రవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం కోరుకొండ మండలంలోని పశ్చిమ గోనగూడెం, జంబుపట్టణం, నరసాపురం, గాదరాడ, కనుపూరు, రాజవరం, కోరుకొండ,కాపవరం, మునగాల, శ్రీరంగపట్నం, రాఘవపురం, కోటికేశవరం, బొల్లెద్దుపాలెం, అచ్చి య్యపాలెం, గరగలంపాలెం, కోటి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండుగంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. గోకవరం మండలంలో గుమ్మలదొడ్డి, అచ్యుతపురం,వెదురుపాక, బావాజీపేట గ్రామలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు అవగతం చేసుకొని సహకరించాలని కోరారు.

## పెట్రోల్ బంకును ప్రారంభించిన మంత్రి నారాయణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయస్ న్యూస్:** బుధవారం ఉదయం స్థానిక క్వారీ సెంటర్ రైతు బజారు ప్రక్కన కోటి 95 లక్షల 85 వేల రూపాయలతో నిర్మించిన ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంకు) ను రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డా.పి.నారాయణ జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సి ప్రత్యేక అధికారి పి ప్రశాంతి, నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణచౌదరి, తదితరులు పాల్గొన్నారు.





శుక్రవారం/20/డిసెంబర్/2024
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### అంబేద్కర్ ని కించపరిచే మాటలు

## మాట్లాడటం కడుసోచనీయం

- అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలి
- అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండించిన తూర్పుగోదావరి కాంగ్రెస్
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ టి.కే విశ్వేశ్వర్ రెడ్డి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగ రూపశిల్పి, రాజనీతి కోవిదుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి కేంద్రమంత్రి అమిత్ షా ఈనెల 17వ తేదిన రాజ్యసభలో మాట్లాడుతూ తీవ్ర అభ్యంతర కరమైన,అమర్యాద కరమైన వ్యాఖ్యలు చేసిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం రాజమహేంద్రవరం లోని గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ క్యాంస విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమిత్ షాకు వ్యతిరేకంగా మరియు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున నిరసన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లా డుతూ భారతదేశంలో కోట్లాదిమంది గౌరవించే భారత దేశ గొప్ప నాయకులలో ఒకరైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి ఉన్నతమైన పదవులలో ఉన్న వ్యక్తి అయిన కేంద్ర మంత్రి అమిత్ షా ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా అమిత్ షా మన భారతదేశ రిపబ్లిక్ పునాదులను దెబ్బతీసే ప్రయత్నం చేశారని, భారత దేశ సామాజిక సామరస్యానికి ముప్పు వాటిల్లే టివంటి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ అమిత్ షాని మంత్రి మండలి నుంచి బర్తరఫ్ చేయాలని, అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, భారత దేశంలో కోట్లాదిమంది ప్రజలు అంబేద్కర్ని అందరూ దేవుడు లాగా కొలుస్తారని అటువంటి అంబేద్కర్ ని కించపరిచే మాటలు మాట్లా డటం కడుసోచ నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, తూర్పుగోదావరి జిల్లా హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ పట్నాల శ్రీనివాస్, పిసిసి సభ్యులు అబ్దుల్లా షరీఫ్, రాజానగరం నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ వడియార్, రాజమండ్రి రూరల్ నియో జకవర్గం కోఆర్డినేటర్ తడాల కొండరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి, ప్రభాకర్ చౌదరి, దొంతుమల్ల రామకుమార్, శాఖ పుల్లారావు, దెయ్యాల రాజు, జాల నటరాజ్,పి ఎస్ ఎన్ రాజు, మహమ్మద్ అలీ, షేక్ జయ లలిత, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### జిల్లాలో రెడ్ క్రాస్ ను

## మరింత బలోపేతం చేద్దాం

- సభ్యత్వాలను మరింతగా పెంచాల్సిన బాధ్యత వహించాల్సి ఉంది
- జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం,సేవా కార్యక్రమాలు చేపట్టడంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చేసే సేవలు అనిర్విచనం అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం లో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కోసం సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ, కొత్తగా తూర్పు గోదావరి జిల్లా ఏర్పాటు అయిన తరువాత సభ్యుల నమోదు,సంస్థలు నమోదు అవ్వడంలో కొంత వెనుకబాటు ఉందన్నారు. ఇందుకు ప్రధాన కారణం సభ్యత్వ విషయంలో అవగాహనా లేకపోవడం ఒక కారణం కావచ్చు అని పేర్కొన్నారు. జె.ఆర్.సి,వై ఆర్ సి రెడ్ క్రాస్ సొసైటీ లలో శాశ్వత సభ్యత్వం కోసం చిన్న మొత్తంలో రుసుము చెల్లించి సభ్యులుగా డిగ్రీ,ఇంటర్ కాలేజీలు, ఇంజనీరింగ్ కళాశాలలు సభ్యత్వం పొంది,జిల్లా యూనిట్ ను బలోపేతం చెయ్యాలని పేర్కొన్నారు. ఇందూ కోసం వివిధ సంస్థ లకు మండల స్థాయిలో లక్ష్యాలను నిర్దేసించా లన్నారు. రెడ్ క్రాస్ లో సభ్యత్వం గౌరవం తో కూడుకున్నదని, చిన్నప్పటి నుండీ అవగాహనా కల్పించి సభ్యత్వం మంచి పౌరులుగా తీర్చి దిద్దేందుకు ఒక వేదిక అన్నారు. రెడ్ క్రాస్ సభ్యులు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం కోసం ఆర్థికంగా సహయ సహకారాలు అందచేయాలని సభ్యులు కోరడం జరిగింది. సి ఎస్ ఆర్ కార్యకలాపాలు కింద నిధులను సమీ కరించడం లో జిల్లా యంత్రాంగం తోడ్పాటు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి కె వాసుదేవరావు, జిల్లా ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ, రెడ్ క్రాస్ జిల్లా యూనిట్ ప్రతిపాదిత అధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి,వైస్ చైర్మన్ దాల్ సింగ్, ట్రెజరర్ సునీల్, సభ్యులు అనంత రావు,ముద్దల అను, సమ న్వయ కర్త మహాలక్ష్మి, ఇతర అధికారులు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

### అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న

## సీ.ఎం సహాయనిధి

**- లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమవుత మవుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి మన చంద్రన్న అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసు కుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. హుకుంపేట గ్రామానికి చెందిన ప్రగళ్లపాటి కల్పనకు 7,00,000/- లక్షల రూపాయలు, మంతెన శ్రీరామ్ మూర్తికి 2,22,731/- రూపాయలు, కాతేరు గ్రామానికి చెందిన జొన్నాడ వీర వెంకట సూర్య సాయికి 1,00,000/- లక్ష రూపాయలు, వలెపు ఈశ్వర్ కు 61,572/- రూపాయలు, డొల్ల గ్రామానికి చెందిన వట్టి తలుపులమ్మకు 40,000/- వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్,నున్న కృష్ణ, బొప్పన నానాజీ,ముమ్మిడి దేవి నాగేశ్వరరావు,గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 27న రాజమండ్రిలో సీపీఐ ఎర్రసైన్యం కవాతు

- సీపీఐ నేతలు కె రామకృష్ణ , అక్కినేని వనజ రాక
- సిపిఐ శత దినోత్సవాన్ని జయప్రదం చేయండి...
- సిపిఐ జిల్లా కార్యదర్శ తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావించి 100 సంవత్సరాలు ఈనెల 26 నాటికి పూర్తవుతున్న సందర్భంగా సిపిఐ శత వార్షికోత్సవాల సభలు, సమావేశాలు,పతాక ఆవిష్కరణలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి అని డిసెంబర్ 27న రాజమండ్రిలో సీపీఐ ఎర్ర సైన్యం కవాతు నిర్వహిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు వెల్లడించారు. గురువారం ఉదయం సీపీఐ సమావేశము జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శత వసంతాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. మధు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి, అలాగే నివాసిత స్థలాలు, బ్యాంకులు జాతీయ కరణ, తెలంగాణ సాయుధ పోరాటం, భారతదేశంలో లౌకిక వ్యవస్థను పటిష్టవంతం చేయడానికి, దేశంలో ప్రజాస్వామ్య రక్షణ కోసం,భారతదేశ స్వతంత్రం ఉద్యమంలో విరోచితమైన ఉద్యమ పాత్ర పోషించిందని, సువర్ణ అక్షరాలు చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని, సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని మధు అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అర్హులైన పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నివాస స్థలాలు ఇచ్చి,ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇప్పుడు అధికారం లోకి వచ్చి ఆరు నెలలు పూర్తయి ఏడో నెల జరుగుతా వున్న ఇచ్చిన హామీపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడం వలన సిపిఐ ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు, అదేవిధంగా నాలుగు లక్షల రూపాయలు పెరిగిన ధరల రీత్యా సరిపోదు కాబట్టి, ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టుబడి కి ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యాలయాల్లో పేదల చేత అర్జీలు పెట్టించి ఉన్నాము... తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులందరిని సమకూర్చి భవిష్యత్లో పోరాటా కార్యక్రమాన్ని నిర్వహి స్తామని అన్నారు. అలాగే విద్యుత్ చార్జీలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమిత్ షా ఆదేశంతోటి ఆదానితో విద్యుత్ ఒప్పందం చేయడం వలన ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు 11సార్లు పెంచారు. అప్పుడు సిపిఐ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఆ కార్యక్రమాల్లో టిడిపి కార్యకర్తలు, నాయకులు అందరూ పాల్గొని మేము గెలిస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ కరెంట్ బిల్లులు ఎవరూ చెల్లించవద్దని చెప్పి ఇవాళ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ట్రూ చార్జీల పేరుతో, సర్దుబాటు ఛార్జిల పేరుతో రకరకాల పేరుతోటి విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతున్నరన్నారు. అదాని విద్యుత్ ఒప్పందాల్లో నాలుగు రాష్ట్రాలకు 2100 కోట్లు లంచాలు ఇచ్చారని న్యూయార్క్ ఈస్ట్రన్ డిస్టిక్ కోర్టులో కేసు ఉండగా ప్రపంచవ్యాప్తంగా భ్రష్టుపడినటువంటి అదాని కేసులు గురించి నోరుమెదక పోవడం చంద్రబా బునాయుడు, పవన్ కళ్యాణ్, జగన్మోహన్ రెడ్డిలు అమిత్ షా, నరేంద్రమోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. మీరు ప్రజల కోసం ఉన్నారా! గుత్తేదారుల కోసం ఉన్నారా! ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తక్షణమే అదానీ వైఖరి పైన నీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీల్ని వెంటనే ఉపసంహరించాలి లేకపోతే గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భాషిర్ బాగ్ విద్యుత్ ఉద్యమం ఎలాగతే చేసామో, అలాంటి ఉద్యమాన్ని తిరిగి చెప్పడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు,జట్ల సంఘము కార్యదర్శి సప్పా రమణ,ఎస్ నౌరుజీ, రమణమ్మ, కె శ్రీనువాస్, సీహెచ్ సునీల్, టి నాగేశ్వరావు, పి లావణ్య తదితరులు పాల్గొన్నారు..

### సమాచారం లేకుండా పీసా గ్రామసభ ఎన్నికలు

## నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధం

**నీటి సంఘం ఎన్నికలకు కూడా సమాచారం లేదు : ఆదివాసీ జేపీసీ, పారా లీగల్ వాలంటీర్స్**



**- దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్.** సమాచారం లేకుండా పీసా గ్రామసభ ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధం అని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీరు తెల్లంశేఖర్ అన్నారు. తెల్లంశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించాలంటే సుమారు నెల రోజుల ముందు నుంచే అధికారికంగా ప్రింట్ అండ్ ఎల్ట్రన్ మీడియా ద్వారా ప్రకటన చేయాలి. అలాగే గ్రామాలలో దండోరా ద్వారా టాం టాం వెయ్యటం వేయాలి. లేదా ఇంటింటికీ డోర్ పోస్టర్లు అతికించాలి. మరియు మైక్ ద్వారా పీసా గ్రామ సభ ఎన్నికలు పలానా తేదీన పలానా గ్రామంలో లేదా అవాసంలో పలానా సమయానికి నిర్వహించటం జరుగుతుందని ప్రచారం చేయాలి. ఎందుకంటే ఏజెన్సీ మన్యంలో రెవిన్యూ గ్రామాలు, అవాస గ్రామాలు దూరం దూరంగా ఉండటం వలన సమాచారం ఆదివాసీ ప్రజలకు సకాలంలో అందడం లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంత నిబంధనలకు విరుద్ధంగా ఆదివాసీ ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ ది:19/12/2024 తేదీ నుండి 25/12/2024 వరకు పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఇదే నెల 14వ తేదీన నీటి సంఘం ఎన్నికలకు కూడా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందన్నారు. ముందస్తుగా ఆదివాసీ ప్రజలకు సమాచారం ఇచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికలు ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించడం మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు. కావున పీసా గ్రామ సభ ఎన్నికల పై ముందుగా గ్రామాలలో ప్రచారం చేసిన తరువాతే పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించాలని అధికారులకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అధార్టీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, దేవీపట్నం ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి మహాసభ మండల ఆర్గనైజర్ అరగంటి వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎన్ సి డి బృంద పరిశీలన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైద్య సేవలల్లో భాగంగా ప్రతిమంగళవారం,గురువారం కేన్సర్ సంబంధిత రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సూర్యప్రభ అన్నారు. గురువారం స్థానిక రాజమహేంద్రవరం జిజిహెచ్ లోని ప్రివెంటివ్ ఆంకాలజి ఒపిడి 222 ను రాష్ట్ర ఎన్ సి డి నోడల్ అధికారి డా.శ్యామల, డబ్ల్యూఒహెచ్ అధికారులు డా. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా నోటి కేన్సర్, గర్భాశయ కేన్సర్ నిర్ధారణ పరీక్షలు, డాక్టర్ రోగులను ఎలా చూస్తున్నారు. అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాసూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రభ మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల నుంచి వైద్యులు కేన్సర్ అనుమానిత కేసులను ఒపిడి 222 రెఫరల్ కార్డుతో (పింక్ రంగు) పంపుతారని తెలిపారు. ఇక్కడ ప్రివెంటివ్ ఆంకాలజి నోడల్ అధికారి ఒపిడి డా. ప్రశాంత్ పరిశీలించిన తరువాత రోగి లక్షణాలను గుర్తిస్తామన్నారు. అనంతరం దంత, సర్జరీ, గైనిక్ విభాగపు వైద్యులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారని తెలిపారు. వైద్య సేవలల్లో భాగంగా ప్రతి మంగళవారం,గురువారం కేన్సర్ వ్యాధి చూస్తారని తెలిపారు. పరీక్షలు చేపించుకున్న ప్రజలతో మాట్లాడి వారి యొక్క ఫీడ్బాక్ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డా.హరిచంద్ర, డి పి ఎం ఓ డాక్టర్ అభిషేక్ ,ఎపిడెమిలోజిస్ట్ సుధీర్, డి పి ఓ సంధ్య, అలి బేగ్ పాల్గొన్నారు .

## పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను భర్త్ రఫ్ చేయాలి
- అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- నూతన పార్లమెంట్ భవనం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించిన ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుంచి భర్త్ రఫ్ చేయాలని ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు డిమాండ్ చేశారు. గురువారం రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మర్రి బాబ్జి, పరమట గణేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు మర్రిబాబ్జి మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారత పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంటు సాక్షిగా హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు నూతన పార్లమెంట్ భవనం ఎదుట అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పడమట గణేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షాను భరత్ రఫ్ చేయాలని కోరారు ఆయనపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి అమ్ములు,శ్రీ వాస్తవ్, అజయ్,పిట్ట చంద్రశేఖర్,రెడ్డి, చేతన్,దాసరి గోపి,గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## ఆ పాత్ర పేరులో కూడా సుకుమార్ మార్క్..!

ఒక సినిమా ప్రేక్షకులను మెప్పించడంలో కేవలం కొన్ని అంశాలు బాగుంటే చాలని కొందరు అనుకుంటారు. ఐతే అలా ప్రేక్షకులను మెప్పించే సినిమాను బాగా అబ్జర్వ్ చేస్తే ఆ సినిమాలో ప్రతి సన్నివేశం, ప్రతి సందర్భం, ప్రతి పాత్ర కదలిక, ప్రతి పాత్ర పేరు ఇలా అన్ని సినిమాకు అనుగుణంగా సందర్భానికి తగినట్టుగా ఉంటాయి. సినిమా స్టోరీ డిస్కషన్ టైం లోనే దీనిపై దర్శకులు చాలా సీరియస్‌గా వర్క్ చేస్తారు. ముఖ్యంగా పాత్రలు వాటి పేర్లు విషయంలో చాలా జాగ్రత్త పడతారు. ఒక చిన్న పాత్ర పేరు సినిమాలో అలా ఎందుకు పెట్టారో తెలిస్తే దర్శకుడి మేధస్సుకి హ్యాట్సాఫ్ అనేస్తారు. అలాంటి సందర్భాలు చాలానే ఉన్నా ప్రస్తుతం సూపర్ హిట్ సినిమా పుష్ప 2 సినిమాలో మరోసారి సుకుమార్ క్రియేటివిటీ ఏంటన్నది వెల్లడైంది. పుష్ప 1 సూపర్ హిట్ కాగా పుష్ప 2పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఐతే సుకుమార్ రెండో పార్ట్‌ని అంచనాలకు మించి ఉండేలా చేయడంతో ఆడియన్స్ ఫిదా అయ్యారు. ఐతే ఈ సినిమాలో సుకుమార్ ప్రతి పాత్రని చాలా క్లవర్‌గా ఎంతో జాగ్రత్తగా రాసుకున్నాడు. పుష్ప 2లో పుష్పరాజ్ ఫ్యామిలీని తన అన్నయ్య ఫ్యామిలీతో కలిపే అన్న కూతురు కావేరి పాత్ర ఒకటి ఉందని తెలిసిందే. కావేరిని కాపాడే క్రమంలోనే పుష్పరాజ్ పూనకాల ఎపిసోడ్ ఫ్యాన్స్‌ని అలరిస్తుంది. ఐతే సినిమాలో ఆ పాత్ర చేసిన పావని కరణం తన పేరు వెనక ఉన్న బ్యాక్ స్టోరీని రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు. సినిమా సెట్‌లో తన ఒరిజినల్ పేరుతోనే అందరు పిలిచారు. ఐతే సుకుమార్ వచ్చి నీ పేరేంటమ్మా అంటే పావని అన్నాను. పాత్ర పేరు అంటే పావనినే అన్నారు. ఐతే అప్పుడు నీ పేరు పావని కాదు కావేరి అన్నారు. కావేరి నది ఎలాగైతే తమిళనాడు, కర్ణాటకని కలుపుతుందో మీ ఫ్యామిలీ, పుష్పరాజ్ ఫ్యామిలీని కలుపుతావ్ అంటూ సుకుమార్ చెప్పారట. ఒక చిన్న పాత్ర పేరుకి ఇంత అర్థం ఉండేలా చూస్తున్నారు కాబట్టే ఆయన అంత గొప్ప దర్శకుడు అయ్యాడంటూ పావని కరణం చెప్పుకొచ్చింది. నిజంగానే అది నిజం.. సినిమాలో ప్రతి చిన్న పాత్రకి తన మార్క్ స్పెషాలిటీ ఉండేలా చేయడమే కాకుండా ప్రతి పాత్రకు ఒక డెఫినేషన్ ఉండేలా చేస్తాడు కాబట్టే సుకుమార్ ఆ రేంజ్‌లో ఉన్నాడని అనుకుంటున్నారు.

## వైరస్ (వర్సెస్) తివారీ.. ఇంకెన్నాళ్లు?



తీవ్రవాదం నేపథ్యంలో రూపొందించిన 'ఫ్యామిలీమ్యాన్' దేశంలో అత్యధికంగా వీక్షించిన వెబ్ సిరీస్‌లలో ఒకటి. ఇప్పటికే రెండు సీజన్లతో అభిమానులను అలరించింది. ప్రస్తుతం మూడో సీజన్ చిత్రీకరణ దశలో ఉంది. అయితే ఈ కొత్త సీజన్ రాక కోసం ఫ్యాన్స్ ఎంతో ఎగ్జయిటింగ్‌గా వేచి చూస్తున్నారు. ఈ సమయంలో ఫ్యామిలీమ్యాన్ 3 స్ట్రీమింగ్ గురించి తాజా అప్‌డేట్ అందింది. ఈ కొత్త సీజన్‌ని చూడాలంటే దీపావళి 2025 వరకూ ఆగాల్సిందే. చిత్రీకరణ, నిర్మాణానంతర పనుల కోసం కనీసం ఇంకో 9-12 నెలల సమయం పడుతుందని తాజా ఇంటర్వ్యూలో మనోజ్ భాజ్ పాయ్ వెల్లడించారు. కొత్త సీజన్ చిత్రీకరణ.. సవరణ.. ఎడిటింగ్ సహా ఇతర పనుల కోసం చాలా సమయం పడుతుందని అన్నారు. ప్రస్తుతం షో చివరి సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారని కూడా వెల్లడించాడు. ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3 బహుభాషల్లో ప్రదర్శితం అవుతుంది గనుక దాని కోసం సబ్ టైటిల్స్‌ని కూడా రెడీ చేయాల్సి ఉంటుందని, మంచి మార్కెట్ వ్యూహాలతో ముందుకు వెళ్లాల్సి ఉంటుదని మనోజ్ భాజ్ పాయ్ తెలిపారు. దీపావళి నాటికి అన్ని పనులు పూర్తయి అమెజాన్ ప్రైమ్ లోకి ఈ వెబ్ సిరీస్ వస్తుంది. కొత్త సీజన్ లో ఎపిసోడ్‌ల సంఖ్య పూర్తిగా ఎడిటింగ్‌పై ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. ఇందులో మనోజ్ బాజ్‌పేయి శ్రీకాంత్ తివారీగా నటించారు.

## దక్ష నాగర్కర్ ప్రత్యేకమైన ఫ్యాషన్



దక్షా నగార్కర్ మరియు ఆమె దుస్తులు ఫ్యాషన్‌లకు చాలా ఇష్టం. ఆమె ప్రముఖ చిత్రాలలో తన పాత్రలకు ప్రసిద్ధి చెందిన నటి. ఆమె రావణాసుర (2023), జోంబీ రెడ్డి (2021), మరియు హెూరా హెూరీ (2015)లో కనిపించింది. ఇటీవల ఆమె రావణాసుర చిత్రంలో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. రావణాసుర ఒక భారతీయ తెలుగు-భాష సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్. దీనికి సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు. శ్రీకాంత్ విస్సా కథ రాశారు. ఈ చిత్రం విజయవంతమైన బెంగాలీ థ్రిల్లర్ విన్సీ డాకి రీమేక్. శ్రీజిత్ ముఖర్జీ దర్శకత్వం వహించిన బెంగాలీ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. ఈ చిత్రంలో సమిష్టి తారాగణం ఉంది. ఈ తారాగణంలో రవితేజ, జయరామ్, సుశాంత్, అను ఇమ్మాన్యుయేల్, ఫరియా అబ్దుల్లా, మేఘా ఆకాష్, దక్ష నాగర్కర్ మరియు పూజిత పొన్నాడ ఉన్నారు. రవితేజ ఈ సినిమాలో నటించడమే కాకుండా నిర్మించాడు కూడా. ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై ఆయన దీనిని నిర్మించారు. అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో సహకరించింది. దక్ష నాగర్కర్ తన ఆకర్షణీయమైన శైలి మరియు దయతో దృష్టిని ఆకర్షించింది. ఆమె తనను తాను బాగా మోస్తుంది మరియు ఆమె ధరించే ప్రతి దుస్తులలో అద్భుతంగా కనిపిస్తుంది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో, ఆమె తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌ను ప్రతిబింబించే చిత్రాలను పంచుకుంటుంది.

క్రీడా వాయిస్

## ఆసీస్‌తో నాలుగో టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే !




ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా జరిగే బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. గబ్బా వేదికగా బుధవారం ముగిసిన మూడో టెస్ట్‌లో టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఓటమిని తప్పించుకున్న టీమిండియా.. రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. ఇదే జోరులో బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆసీస్‌ను ఓడించాలని భావిస్తోంది. ఇప్పటికే ఈ మ్యాచ్‌కు సంబంధించిన ప్రణాళికలపై ఫోకస్ పెట్టింది. ఈ మ్యాచ్ కోసం తుది జట్టులో టీమిండియా మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా బౌలింగ్‌లో తడబడుతున్న స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై వేటు వేయనుంది. అతని స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాను తుది జట్టులోకి తీసుకోవచ్చు. జస్‌ప్రీత్ బుమ్రాకు అండగా సిరాజ్ మరో ఎండ్‌లో రాణించలేకపోతున్నాడు. గబ్బా టెస్ట్‌లో సిరాజ్ తొడ కండరాల గాయంతో కూడా ఇబ్బంది పడ్డాడు. ఈ గాయం నేపథ్యంలో అతనికి నాలుగో టెస్ట్ నుంచి విశ్రాంతినిచ్చే ఛాన్స్ ఉంది. గబ్బా టెస్ట్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన రవీంద్ర జడేజాను జట్టులో కొనసాగించే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్‌లో జడేజా సత్తా చాటినా.. బౌలింగ్‌లో మాత్రం తేలిపోయాడు. బౌలింగ్ కోసం ఆలోచిస్తే జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్ రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టవచ్చు. అతని స్థానంలో ధ్రువ్ జురెల్ లేదా సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం ఇవ్వవచ్చు. చివరి అవకాశంగా శుభ్‌మన్ గిల్‌ను కొనసాగించే అవకాశాలు కూడా ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ స్థాయికి తగ్గట్లు రాణించాల్సి ఉంది. టాప్ - 6 బ్యాటర్లలో ముగ్గురు చెలరేగినా టీమిండియాకు తిరుగుండదు.

## ఐసీసీ కీలక ప్రకటన.. భారత్‌కు బిగ్ షాక్ !




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. అప్‌కమింగ్(2024-2027) ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికగానే జరుగుతాయని పేర్కొంది. పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. భారత్ వేదికగా జరిగే మహిళల వన్డే ప్రపంచకప్ 2025, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్‌గా ఇచ్చినట్లు తెలిపింది. 2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తదని పేర్కొంది . పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్‌ను అతి త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా.. ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన తటస్థ వేదిక ఏంటో ఐసీసీ వెల్లడించలేదు. దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ వాయిదా వేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ.. ఐసీసీని కోరింది. తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. కానీ ఐసీసీ గట్టిగా వాదించడంతో తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీల్లో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌కు భారత్ అంగీకరించలేదు. కానీ సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది.

## ప్లే ఆఫ్స్ రేసు నుంచి తెలుగు టైటాన్స్ ఔట్ !




ప్రోకబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్ 11లో తెలుగు టైటాన్స్ పోరాటం ముగిసింది. ప్లే ఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ ఓటమిపాలైంది. బుధవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 37-41 తేడాతో పట్నా పైరేట్స్ చేతిలో ఓటమిపాలైంది. ఈ విజయంతో పట్నా పైరేట్స్ ప్లే ఆఫ్స్ చేరింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఇరు జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. ఫస్టాఫ్‌లో పట్నా పరైట్స్‌ను ఒకసారి ఆలౌట్ చేసినా.. తెలుగు టైటాన్స్ 18-19తో వెనుకంజలో నిలిచింది. సెకండాఫ్‌లో ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి. చెరో పాయింట్‌తో మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాయి. కీలక సమయంలో తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేసిన పట్నా.. పైచేయిసాధించింది. నాలుగు పాయింట్స్ ఆధిక్యంతో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. పట్నా విజయంలో దేవాంక్(14), కెప్టెన్ అంకిత్(6) కీలక పాత్ర పోషించారు. తెలుగు టైటాన్స్ తరఫున కెప్టెన్ పవన్ సెహ్రావత్(9) రాణించినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయంతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న తెలుగు టైటాన్స్ టాప్-6 ప్లేస్ కోసం మరో మ్యాచ్ గెలవాల్సి ఉంది. చాలా సీజన్ల తర్వాత తెలుగు టైటాన్స్ ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేసింది. కీలక సమయంలో కెప్టెన్ పవన్ సెహ్రావత్ గాయంతో జట్టుకు దూరమవ్వడం తెలుగు టైటాన్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసింది. హర్యానా స్టీలర్స్, పాట్నా పైరేట్స్‌తో పాటు దబాంగ్ ఢిల్లీ, యూపీ యోధాస్ ప్లే ఆఫ్స్ చేరాయి. మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 60-29 తేడాతో బెంగాల్ వారియర్స్‌ను చిత్తు చేసింది.

## గంభీర్ వల్లే అశ్విన్ రిటైర్మెంట్..?



టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం అశ్విన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అశ్విన్.. అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. సిరీస్ మధ్యలోనే అశ్విన్ ఇలా రిటైర్మెంట్ ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాకుండా అనేక సందేహాలకు దారి తీసింది. అసలు ఇంత సడెన్‌గా అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడానికి గల కారణాలు ఏంటని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టడంతోనే అశ్విన్ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడిందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చి గంభీర్.. అశ్విన్‌కు చెక్ పెట్టాడని, మిగిలిన సీనియర్ ఆటగాళ్లు కూడా అశ్విన్ బాటలో నడిచే సమయం ఎంతో దూరంలో లేదని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో అశ్విన్ తడబడగా.. గంభీర్ సడన్‌గా వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకొచ్చాడు. అతను వచ్చిన అవకాశాలను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్‌కు బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉండటంతో అశ్విన్ వెనకబడిపోయాడు. పెర్త్ టెస్ట్ వేదికగా అశ్విన్, జడేజాలను కాదని సుందర్‌కు అవకాశం ఇచ్చారు. తద్వారా అశ్విన్ స్థానాన్ని సుందర్ భర్తీ చేయగలడనే సంకేతాన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ ఇచ్చింది. పింక్ బాల్ టెస్ట్‌లో అశ్విన్‌కు అవకాశం కల్పించినా.. స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. మూడో టెస్ట్‌లో అతని స్థానంలో వచ్చిన జడేజా అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియాకు ఓటమి తప్పించాడు. ఈ ప్రదర్శనతో చివరి రెండు టెస్ట్‌ల్లో జడేజాను పక్కనపెట్టలేని పరిస్థితి నెలకొంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతోనే డబ్ల్యూటీసీ 2023-2025లో భారత మ్యాచ్‌లు ముగుస్తాయి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com